నేటిధాత్రి

నిఖార్సయిన వార్తల నిజరూపం

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ గురువారం 19-08-2021 సంపుటి : 17 సంచిక : 116 పేజీలు : 08 రూ॥ 5.00

24 గంటల్లో 424 కొత్త కేసులు

హైదరాబాద్,నేటిధాత్రి: తెలంగాణలో గడిచిన 24 గంటల్లో 91,350 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 424 కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన పాజిటివ్ కేసులు 6,53,626కు చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. 24 గంటల వ్యవధిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో ఇప్పటివరకు రాష్ట్రంలో మృతి చెందిన వారి సంఖ్య 3,849కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో 449 మంది కోలుకోవడం ద్వారా రాష్ట్రంలో కోలుకున్న వారి సంఖ్య 6,42,865కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 6,912 యాక్టివ్ కేసులున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది.

దళిత బంధుపై హైకోర్టులో విచారణ

2లో..

ఏడాదైనా ఏడుపే మిగిలింది



- పూర్తిగా అడ్డం తిరిగిన భూ బాగోతం
- చేజారిన మేయర్ , డిప్యూటీ మేయర్
- ఒక మిగిలింది ఎనుమాముల ఒక్కటే
- అదైనా అందేనా...మళ్లీ కథ కంచికేనా...?
- బాధితుల కష్టాలు బాధితులవి... అవి తీరనివి?
- ఆ నాయకుడికి దెబ్బ మీద దెబ్బ
- నమ్మించిన వారిని మళ్లీ మళ్లీ నమ్మించాల్సిన పరిస్థితి
- ఎరక్కపోయి ఇరుక్కొని విలవిలలాడుతున్న ప్రముఖులు
- ఒక్క నాయకుని కోసం పదుల సంఖ్యలో త్యాగాలు
- పదవి లేదు, వస్తుందన్న భరోసా లేదు
- పెట్టిన పెట్టుబడిపోయి, మళ్లీ మళ్లీ సర్ధినవి పోయి, ఇల్లు గుళ్లు చేసుకున్నవారి గోడుకెవరు దిక్కు?



కట్టా రాఘవేంద్రరావు
చీఫ్ ఎడిటర్ (విశ్లేషణ కర్త)
8297779999,9908658888

హైదరాబాద్,నేటిధాత్రి: ఎక్కడో స్విచ్ వేస్తే ఎక్కడో బల్బ్ వెలగడం సైన్సు. ఎక్కడో జరిగిన సంఘటనకు ఎక్కడో బాధితులు బారువు మనడం వ్యాపారం. వింటుంటే విచిత్రంగా వుందా? అవును. మరి. కష్టాలు పడ్డోడు కన్నీళ్లు మింగుతూ కాలం వెళ్లదీస్తుంటాడు. వినేవారు విచిత్రమైన నవ్వులతో దాని గురించి చర్చించుకుంటాడు. కారకులు దర్జాగానే తిరుగుతుంటారు. రాత్రైతే ఇంట్లో కూర్చొని తమను తాను తిట్టుకుంటూ, ఏడ్చుకుంటూ, చీదరించుకుంటూ బతుకులీడుస్తుంటారు. ఆశల పల్లకిలో ఊరేగుతూనే వుంటారు. పక్కొళ్లను పదేపదే మోసం చేస్తూనే వుంటారు. ఇంతకీ కథేమిటనుకుంటున్నారా?

అదో అప్పుల అప్పారావు సినిమా కథ?

కాని ఇక్కడ అప్పుల గోల సేమ్..టు..సేమ్...కాని దాని వెనక కథే వేరు. తన కోసం, తన పరపతి కోసం, రాత్రికి రాత్రి కోట్లకు పడగెత్తాలన్న అత్యాశ కోసం, మీకూ వాటాలంటూ నమ్మించి అమాయకులను మోసం చేసిన కథ ఇది. అనగనగా ఓ నాయకుడు. వరంగల్ జిల్లాలో సరికొత్త అవతారం ఎత్తిన నాయకుడు. ఆదినుంచి ఉద్యమ కారుడేం కాదు. కాని కారుకు సాయం చేయడం మొదలు పెట్టిన నాయకుడు. పదవుల మీద ఎన్నో ఆశలున్న నాయకుడు. ఎలాగైనా పెద్ద పదవులు పొందాలన్న ఆశయంతోను నాయకత్వం చేస్తున్న నాయకుడు. కాని లోపాలు బోలేడు. అందుకే పదవులు వచ్చినట్లే వచ్చి, ఊరించి వెళ్లిపోతున్నాయి. ఆ పదవుల

2లో..

సస్యశ్యామల జిల్లాగా సిరిసిల్ల

- పెండింగ్ పనుల పూర్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలి
- అభివృద్ధికి ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం
- ప్రాజెక్టులు, ఆయకట్టు వివరాలతో సమగ్ర నివేదిక
- ప్రగతిపై ప్రజాప్రతినిధులు, రైతుల సూచనలు తీసుకోండి
- జిల్లాలో ప్రతి అంగుళానికి సాగునీరు అందించేలా చర్యలు
- జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశంలో మంత్రి కేటీఆర్

2లో..

హైదరాబాద్ ,నేటిధాత్రి: సిరిసిల్ల జిల్లాలో వ్యవసాయ యోగ్యమైన ప్రతి అంగుళం భూమికి సాగునీరు అందించి, సిరిసిల్లను సంపూర్ణ సస్యశ్యామల జిల్లాగా తయారు చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ

మల్కాజ్‌గిరి ఘటనపై జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఆగ్రహం

- నిందితులను రక్షించడానికి అధికారుల ప్రయత్నం
- మహిళలపై అనుచిత వ్యాఖ్యలు తీవ్రమైన అంశం
- నిందితులను 24 గంటల్లో అరెస్ట్ చేయాలని ఆదేశం
- లేదంటే పోలీసులపై చర్యలు తీసుకుంటాం
- మీడియా సమావేశంలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యుడు అరుణ్ హల్దర్

2లో..

హైదరాబాద్,నేటిధాత్రి: మల్కాజ్‌గిరి ఘటనపై జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఆయన అనుచరులు దళిత మహిళలను కులం పేరుతో దూషించారని, అంబేద్కర్

గవర్నర్ తమిళిసై తల్లి మృతిపై ప్రముఖుల సంతాపం

డెస్క్,నేటిధాత్రి: తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తల్లి కృష్ణకుమారి కన్నుమూశారు. నిన్న తీవ్ర అస్వస్థతకు గురైన కృష్ణకుమారిని హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి వెంటిలేటర్ పై చికిత్స అందించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆమె ఇవాళ ఉదయం తుదిశ్వాస విడిచారు.గవర్నర్ తమిళిసై తల్లి మృతి పట్ల సీఎం కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ , పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి, బీజేపీ నేత ఈటల రాజేందర్ సంతాపం వ్యక్తం చేశారు. గవర్నర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ హిమ కోహ్లీ, మంత్రి కేటీఆర్ రాజ్ భవన్ కు వెళ్లి కృష్ణకుమారి పార్థివదేహానికి నివాళులర్పించారు. గవర్నర్ ను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఇవాళ సాయంత్రం గవర్నర్ సొంత

ఊరు సాలిగ్రామానికి కృష్ణకుమారి పార్థివదేహాన్ని తీసుకెళ్లనున్నారు. రేపు చెన్నైలో కృష్ణకుమారి అంత్యక్రియలు జరగనున్నాయి.

పోటెత్తిన రావిర్యాల

జోరువానలోనూ సభ విజయవంతం

- ప్రాణ త్యాగలేవరివి..భోగాలెవరివి
- 18 నెలల్లో కేసీఆర్‌ను గద్దె దించడానికి ప్రజలు సిద్ధం
- దళిత బంధు రూ.10 లక్షలు ఎవరి భిక్ష కాదు
- తెరాస పాలనలో దోపిడికి గురైన దళిత, గిరిజన ప్రజలు
- రావిర్యాల సభలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ , నేటిధాత్రి: రానున్న హుజురాబాద్ ఉప ఎన్నికల్లో తెరాసను బొంద పెట్టాలని టీపీసీసీ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం చనిపోయిందెవరో ఇవాళ తెలంగాణ సంపదను దోచుకుంటున్నదెవరో ప్రజలు ఆలోచించాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని రావిర్యాలలో 'దళిత, గిరిజన ఆత్మగౌరవ దండోరా' బహిరంగ సభ జరిగింది. తెరాస పాలనలో దళిత, గిరిజన వర్గాలకు జరిగిన అన్యాయాన్ని, మోసాన్ని ఎండగట్టి ప్రజల్లో చైతన్యం నింపేందుకు ప్రతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 'దండోరా' బహిరంగ సభలను ఏర్పాటు చేయాలని టీపీసీసీ నిర్ణయించింది. ఇందులో భాగంగా రెండో సభ రావిర్యాలలో జరిగింది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఆవేశంతో ఉన్నారు. మరో 18 నెలల్లో కేసీఆర్‌ను గద్దె దించాలని ఆవేశంగా ఉన్నారు. కృష్ణానది ఉప్పొంగినట్లు కాంగ్రెస్ సభకు ప్రజలు వచ్చారు. సీఎం హుజూరాబాద్ సభకు ఎంతమంది వచ్చారో చూశాం. కాంగ్రెస్ సభలు చూసి కేసీఆర్ గుండెల్లో గునపం దిగినట్లుంది. దళిత బంధు కింద ఇచ్చే రూ.10లక్షలు ఎవరి భిక్షం కాదు. తెరాస ఏడేళ్ల పాలనలో దళిత, గిరిజన వర్గాలు దోపిడీకి గురయ్యాయని విమర్శించారు. వర్షంలో తడుస్తూనే రేవంత్‌రెడ్డి తన ప్రసంగం కొనసాగించారు.అంతకు ముందు ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ గతంలో

2లో..

ఇంకా దొరకని మహిళ ఆచూకి

2లో..

హైదరాబాద్,నేటిధాత్రి: గాంధీ ఆసుపత్రిలో అక్కాచెల్లెళ్లపై జరిగిన సామూహిక అత్యాచార కేసులో కనిపించకుండా పోయిన మహిళ కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. నార్త్ జోన్‌లో ఉన్న పోలీసులతో పాటు, పలు టీమ్‌లు గాంధీ ఆసుపత్రిలో కనిపించకుండా పోయిన మరో బాధితురాలి కోసం ఆసుపత్రి మొత్తం జల్లెడ పడుతున్నారు. ఆమె దొరికితేనే అసలు విషయం బయటపడే అవకాశం ఉండడంతో 10 అంతస్తుల గాంధీ ఆస్పత్రిలోని 379 గదులను వెతుకుతున్నారు. డ్రైనేజితో మొదలుకొని చెట్ల పొదల వరకు ఏదీ వదలకుండా పోలీసులు గాలిస్తున్నారు.పోలీస్ కమిషనర్ ఆదేశాలతో మిస్సింగ్‌లో ఉన్న మహిళ ఫోటో పట్టుకొని ప్రతి ఒక్కరికి చూపించి విచారణ జరుపుతున్నారు. కొన్ని చోట్ల సీసీ

యువతిపై అత్యాచారం

2లో..

హైదరాబాద్,నేటిధాత్రి: రాష్ట్ర రాజధానిలో మరో యువతి సామూహిక అత్యాచారానికి గురైంది. 20 ఏళ్ల యువతిని కిడ్నాప్ చేసిన కొందరు ఆటో డ్రైవర్లు ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. సైదాబాద్‌లోని సంతోష్‌నగర్‌లో యువతిని

బండి సంజయ్ పాదయాత్ర షెడ్యూల్ ఇదే

- 24న చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం నుంచి పాదయాత్ర ప్రారంభం
- ఎగ్జిబీషన్ గ్రౌండ్‌లో పాదయాత్ర,ప్రారంభ సభ
- భారీ ఏర్పాట్లు చేస్తున్న పార్టీ శ్రేణులు

2లో..

హైదరాబాద్,నేటిధాత్రి: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ చేపట్టనున్న పాదయాత్ర షెడ్యూల్ ను మంగళవారం ప్రకటించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్, పాదయాత్ర ప్రముఖ్ డాక్టర్ మనోహర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారి బంగారు శృతి, పాదయాత్ర ప్రముఖ్, సహ ప్రముఖ్ శ్రీ వీరేందర్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి, సుధాకర్ శర్మ, చంద్రశేఖర్ హాజరై 'ప్రజా సంగ్రామ యాత్ర' కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం పాదయాత్ర షెడ్యూల్ మీడియాకు విడుదల చేశారు. నియంతృత్వ కుటుంబ పాలన, అవినీతి విముక్తి కోసం బండి సంజయ్ శంఖారావం పూరిస్తూ చేపట్టనున్న పాదయాత్ర ఈనెల 24న చార్మినార్

రాష్ట్రంలో సెకండ్ వేవ్ ముగిసింది

- రాష్ట్రంలో 1.65 కోట్ల మందికి కొవిడ్ వ్యాక్సినేషన్
- రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకుడు జీ శ్రీనివాసరావు

2లో..

హైదరాబాద్,నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్రంలో కొవిడ్ సెకండ్ వేవ్ ముగిసిందని ప్రజారోగ్య సంచాలకుడు జీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొవిడ్ చాలావరకు అదుపులోకి వచ్చిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జ్వరం వస్తే కొవిడ్ కారణంగానే సంక్రమించిందని అను

దళితుల అభ్యున్నతి కోసం పోరాడుతా

2లో..

కరీంనగర్ జిల్లా,జమ్మికుంట, నేటిధాత్రి: రాష్ట్రంలోని దళితుల అభ్యున్నతికి ఆర్థిక ఎదుగుదలకు నిరంతరం పోరాటం చేయడంలో ఎప్పుడూ ముందుంటానని తన పోరాటం ఫలితంగానే ఈ రోజు దళితబంధుకు అంకురార్పనం జరిగిందని ఏదైనా పోరాటాల ఫలితంగానే సాధ్యమవుతుందని మాజీ మంత్రి, భాజపా నేత ఈటల రాజేందర్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో హుజరాబాద్ నియోజ కవర్గానికి దళితబంధు పథకం రావ డానికి కారణమైన ఈటల రాజేందర్ కి దళిత సంఘాల సమైక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం దళితుల ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి మాల వేశారు.

ఏడాదైనా ఏడుపే మిగిలింది

మొదటిపేజి తరువాయి

ఆశలు చపే, ఎంతో మందిని నమ్మించి, తన రాజకీయ వ్యాపార అవసరాలు తీర్చుకుంటూ వున్నారు. కాని అక్కడినుంచి పైసా వచ్చింది. లేదు ఇచ్చిన బాధితులకు ఇచ్చింది లేదు. కనీసం పదవులైనా వస్తే, పది పనులు చేసి పెట్టి పైసలు సంపాదిం చుకుందామంటే అదీ కానరావడంలేదు. అందరికీ శఠగోపం పెట్టి, తనకు తాను శపించుకున్నట్లైంది ఆ నేత పని.

ఇంతకీ ఏం జరిగింది

గతంలో రాష్ట్రంలోనే సంచనలం సృష్టించిన భూ వివాదానికి చెందిన తెరవెనుక కథకు మూలమది. అసలు ఇంత వరకు ఆ భూములెవరివో బైటకు రాకపోయినా, దాన్ని చూపించి వ్యాపారం చేసుకున్నవారు చాల మందే వున్నారు. అందుకే రియల్ వ్యాపారం ఎప్పుడూ రియల్‌గానే వుండాలి. కాని వుండదు. వుంటే ఆకాశాన్నంటే రేట్లు పెరిగేవి కాదు. ఈ తగాదాలు వుండేవి కాదు. మనుషుల మధ్య మోసానికి తావులేదు. ఎనభైవ దశకంలో ఇట్లు ఒక సౌకర్యం. కాని ఇప్పుడు విలాసం. విలాపం. వ్యాపారం. స్థిరాస్థితికి మూలం. ఇంత తతంగం వుండడంతో పొలాలన్నీ విల్లాలు చేసి, భూమిని కేకుల్లా కట్ చేసి మరీ అమ్ముతున్నారు. ఇలాంటి వ్యాపారం విషయంలో గత ఏడాది ఓ పెద్ద సంఘటన జరిగింది. మేడ్చల్ జిల్లాలో ఓ వంద ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ విషయంలో ఓ రెవిన్యూ అధికారి లంచావతారం బట్టబయలైంది. రాష్ట్రమంతా ఆశ్చర్యపోయింది. అయితే అనూహ్యంగా దానికి కారణమైన తహసిల్దార్ జైలులోనే ఉసురు తీసుకున్నాడు. ఇక్కడితో కథ కంచికి చేరింది. ఏం జరగుతుందన్నది ఎవరికీ తెలియంకుండాపోయింది. కాని దాని వెనక ఎక్కడెక్కడి మూలాలు ఏం జరిగాయన్నదానిపై రకరకాల కథనాలున్నాయి. అందులో వరంగల్ నగర నేతలకు, అధికారులకు వున్న లింకులు అప్పట్లో సంచలనంగా మారాయి. వరంగల్ జిల్లాకు చెందిన ఓ తహసిల్దార్ నుంచి డబ్బు అందిందన్న వార్తలు కూడా వచ్చాయి. కాని ఆ అధికారి ఎవరు అన్నది ఎవరూ బైట పెట్టలేదు. కాని ఆ అధికారికి సొమ్ము అందించిన మూలాలు చాలా విచిత్రంగా వున్నట్టు కొన్ని వార్తలున్నాయి.

పదవులపై ఎన్నో ఆశలు పెట్టుకున్న నేత

నాయకుడన్న తర్వాత ఆశలు, పదవులు, వ్యాపారాలు, సొమ్ములు కామన్. వీటికి తోడు వుండాల్సినవి అన్నీ వుంటున్న రోజులు. కాని పైకి ఎంత నాయకుడిగా ఎదిగినా కొన్ని సార్లు కోరకున్న పదవులు రావు. అక్కడే అసలు చిక్కు వచ్చిపడుతుంది. మేడ్చల్ జిల్లాలో జరిగిన భూ కుంభకోణానికి సంబంధించి పెద్దఎత్తున వ్యాపారాల లావాదేవీలు జరుగుతాయని ఊహించిన నేతకు కథ అడ్డం తిరగడంతో ఏం చేయాలో తోయలేదు. పైగా దాన్ని బూచిగా చూపి, ఎంతో మంది వద్ద డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు న్నాయి. బాధితులు ఇప్పటికీ ఆయనను నిత్యం ప్రశ్నిస్తూనే వున్నారు, అయితే సదరు నేత ఆశలు భూమి విషయంలో ఆవిరైనా, ఎన్నికల్లో నిలబడి మేయర్ అవ్వాలనుకున్నాడు. కాని ఇక్కడ కూడా జెల్ల కొట్టింది. అయితే కార్పోరేటర్ మాత్రం అయ్యాడు. కార్పోరేటర్ టిక్కెట్టును చూపించి, మేయర్ కావడం ఖాయమని చెప్పి, ఇప్పటికే కొంత ముట్ట జెప్పిన బాధితులనుంచి మళ్లీ మరి కొంత వసూలు చేశాడు. వాళ్లు కూడా పోయినదాన్ని దక్కించుకోవాలన్న ఆశతో ఇచ్చారు. కాని సదరు నేత విషయం పార్టీ పెద్దలకు తెలసి, మేయర్ పదవిని మరొకరికి ప్రకటించారు. దాంతో గొంతులో పచ్చి వెలక్కాయ పడింది. కనీసం డిప్యూటీ మేయర్ కూడా అందలేదు. ఆయనకు అండగా వున్న ఓ ఎమ్మెల్యే పరపతి నడవలేదు. అందుకే ఆ నేతకు ఏ పదవి రాలేదు.

ఇప్పుడు మార్కెట్ పదవిపై కన్ను?

ఇక అన్నీ పోయాయి. భూమి పోయింది. దాని మీద ఆశలు పోయాయి. మేయర్ పోయింది. డిప్యూటీ మేయర్ కూడా రాలేదు. ఇక మిగిలింది మార్కెట్ కమిటీ చైర్మన్. ఎలాగైనా దాన్ని పొందితే తప్ప తన బాధలు పోవు. బాధితులకు కష్టాలు నెరవేరవు. వారు సమకూర్చినవి చెల్లించలేదు. దాంతో ఎలాగైనా నాకే ఆ పదవి కావాలని జిల్లా నేతల వద్ద పట్టుపట్టుకొని కూర్చున్నారట. మేయర్ కావాలని కలలు గని, కార్పోరేటర్ కు పోటీ చేసి గెలిచానే తప్ప, తన స్థాయికి ఆ పదవి చాల చిన్నదని ఆ నాయకుడి అభిప్రాయం. అయితే ఎమ్మెల్యే స్థాయి నాయకులకు మాత్రమే రెండు పదవులు అందుకునే వీలుంది. కొన్ని శాఖలకు ఎమ్మెల్యే స్థాయి నేతలను ఎంపిక చేయడం జరుగుతుంది. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు కూడా స్టాండింగ్ కమిటీలలో పదవులు ఇవొచ్చు. కాని జల్లా స్థాయికి చెందిన వివిధ కమిటీ చైర్మన్‌ల పదవులు గతంలో పెద్దగా ఇచ్చిన దాఖలాలు లేవు. అయినా జిల్లాలో ఎంతో మంది నాయకులు వుండగా, ఒక నేతకు రెండు పదవులు అన్నది నాయకులు ఒప్పుకునే విషయమే కాదు. రాజ్యాంగ రిత్యా కూడా అది సాధ్యం కాదు. కార్పోరేటర్‌గా ఎన్నికైనా మేయర్ పదవికి అర్హుడినని అనుకున్నా, ఆ పదవే జారిపోయింది. అలాంటిది ప్రతిష్టాత్మకమైన మార్కెట్ కమిటీని అప్పగించేందుకు పార్టీ అధిష్టానం సుముఖంగా లేదని సమాచారం. కాని సదరు నాయకుడు మాత్రం పదవి తనకు ఖాయన్న మాట మాత్రం ప్రచారం చేసుకుం టున్నారు. బాధితులను భుజ్జగిస్తున్నాడు. ఇది ఎంత కాలం సాగుతుందో...గాని బాధితులు ఒక్కసారి రోడ్డు మీదకు వస్తే మాత్రం పెద్ద సంచనలమే అవుతుందని చెప్పడంలో సందేహం లేదు.

సస్యశ్యామల జిల్లాగా సిరిసిల్లల

మొదటిపేజి తరువాయి

మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగానికి, సాగునీటి శాఖ అధికారులకు మంత్రి కే. తారకరామారావు బుధవారం దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో రాష్ట్రస్థాయి సాగునీటి శాఖ ఉన్నతాధికారులతో పాటు జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా శాసన సభ్యులతో మంత్రి బుధవారం సుదీర్ఘ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

పెండిగ్ పనుల పూర్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలి..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా నూతన ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు ప్రస్తుత ప్రాజెక్టుల విస్తరణ ద్వారా సాధ్యమైనన్ని ఎక్కువ ఎకరాలకు సాగునీరు అందించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్ మేరకే సిరిసిల్ల జిల్లాలో వ్యవసాయ యోగ్యమైన ప్రతి అంగుళం భూమికి సాగునీరు అందించేలా ప్రయత్నం చేద్దామన్నారు. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు జలాల రాకతో జిల్లాలో భారీ ఎత్తున వ్యవసాయ సాగు పెరిగిందన్నారు. అయితే ప్రస్తుతం మిగిలిపోయిన పనులను పూర్తి చేయడం ద్వారా వ్యవసాయ సాగుని సంపూర్ణం చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా అధికారులను కేటీఆర్ ఆదేశించారు.

అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు

జిల్లాలో ఉన్న ప్రతి చెరువుని నింపడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న సాగునీటి వనరులు అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులకు సంబంధించిన సూక్ష్మస్థాయి ప్రణాళికలను సిద్ధం చేయాలని, ఈ దిశగా స్థానిక ప్రజాప్రతినిధులు, రైతాంగం సూచనలను సైతం పరిగణలోకి తీసుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా పరిధిలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం, నియోజకవర్గాల పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యేలు చెన్నమనేని రమేష్, రసమయి బాలకిషన్, సుంకే రవికుమార్ తదితరుల నుంచి క్షేత్రస్థాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రస్తుతం కొనసాగుతున్న పనులను పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు ప్రభుత్వం నుంచి అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

ప్రాజెక్టుల ఆయకట్టు వివరాలతో సమగ్ర నివేదిక..

ప్రస్తుతం కొనసాగుతున్న పనుల్లో అతి త్వరగా పూర్తయ్యే పనుల పైన దృష్టిసారించి, వాటిని పూర్తిచేసే దిశగా కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లా పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాలు, మండలాలు, గ్రామస్థాయిలో నీటి వనరులు వాటి కింద ఉన్న ప్రాజెక్టుల ఆయకట్టు వివరాలతో కూడిన ఒక సమగ్ర నివేదికను తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎమ్మెల్యేలతో పాటు ఇరిగేషన్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, పలువురు సాగునీటి శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సెకండ్ వేవ్ ముగిసింది

మొదటిపేజి తరువాయి

కోవద్దని ప్రజలకు సూచించారు. జ్వరం వస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. బుధవారం కింగ్‌కోఠిలోని తన కార్యాలయంలో డీహెచ్ శ్రీనివాస రావు మీడియాతో మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రాద్రి, ములుగు జిల్లాల్లో 340 మలేరియా కేసులు నమోదయ్యాయి. అదేవిధంగా హైదరాబాద్, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో డెంగీ కేసులు భారీగా నమోదవుతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 1200కుపైగా డెంగీ కేసులు వచ్చినట్లు తెలిపారు. 13 జిల్లాల్లో మలేరియా, డెంగీ అధికంగా ఉన్నాయని గుర్తించామని శ్రీనివాస రావు వెల్లడించారు.

రాష్ట్రంలో 1.65 కోట్ల మందికి కొవిడ్ వ్యాక్సినేషన్

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 1.65 కోట్ల మందికి కొవిడ్ వ్యాక్సిన్ ఇచ్చినట్లు ప్రజారోగ్య సంచాలకుడు జీ శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రంలో 56 శాతం మందికి తొలి డోస్ వ్యాక్సిన్ వేసినట్లు వెల్లడించారు. 34 శాతం మందికి రెండు డోసులు పూర్తి చేసినట్లు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో దాదాపు 100శాతం మందికి.. జీహెచ్ఎంసీలో 90శాతం మందికి కనీసం ఓ డోస్ పూర్తి చేశామని చెప్పారు.

దళిత బందుపై హైకోర్టులో విచారణ

మొదటిపేజి తరువాయి

హైదరాబాద్,నేటిధాత్రి: వాసాలమర్రిలో దళిత బంధు అమలుపై హైకోర్టులో విచారణ జరిగింది. వాచ్ వాయిస్ ఆఫ్ పీపుల్ సంస్థ దళిత బంధుపై హైకోర్టులో పిల్‌పై వేసింది. బుధవారం ఈ పిల్‌పై న్యాయస్థానం వాదనలు వినింది. నిబంధనలు ఖరారు చేయకుండానే నిధులు విడుదల చేశారని కోర్టు దృష్టికి పిటిషనర్ తెచ్చారు. నిబంధనలు ఖరారు చేసినట్లు హైకోర్టుకు అడ్వొకేట్ జనరల్ తెలిపారు. దళిత కుటుంబాలన్నింటికీ దళిత బంధు పథకం వర్తిస్తుందని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. నిబంధనలకు సంబంధించిన జీవో వెబ్‌సైట్‌లో లేదని పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు. జీవోలు ప్రజల మందు ఉంచడానికి ఉన్న ఇబ్బందేంటని హైకోర్టు ప్రశ్నించింది. అడ్వొకేట్ జనరల్ వివరణను కోర్టు నమోదు చేసుకుంది. జీవోలన్నీ 24 గంటల్లో వెబ్‌సైట్‌లో పెట్టాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

బండి సంజయ్ పాదయాత్ర షెడ్యూల్ ఇదే

మొదటిపేజి తరువాయి

భాగ్యలక్ష్మి ఆలయం నుంచి బండి సంజయ్ పాదయాత్ర ప్రారంభం అవుతుంది. ఆలయంలో పూజాదికాలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభిస్తారు. ఎగ్జిబిషన్ మైదానంలో పాదయాత్ర ప్రారంభ సభ జరుగుతుంది. దారి మధ్యలో పబ్లిక్ గార్డెన్ పోలీసు కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి, అలాగే అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపానికి, మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పిస్తారు. రాత్రికి షేక్ పేటలో బస చేస్తారు.

25న షేక్ పేట, గోల్కొండ కోట, లంగర్ హౌజ్, బాపూఘాట్, అరె మైసమ్మగుడి, అజీజ్ నగర్, చిల్కూరు క్రాస్ రోడ్డు వరకు. పాదయాత్రలో భాగంగా గోల్కొండ కోట వద్ద,బాపూ ఘాట్ వద్ద,అరె మైసమ్మ గుడి వద్ద సభలు జరుగుతాయి. మధ్యాహ్నం బాపూజీఘాట్ వద్ద మహాత్మాగాంధీకి నివాళు లర్పిస్తారు. చిలుకూరు క్రాస్ వద్ద రాత్రి బస.

26న చిలుకూరు క్రాస్ నుంచి మొయినాబాద్ మీదుగా తోలికట్ట వరకు పాదయాత్ర. మధ్యాహ్నం ఎంఎన్ సహారా వద్ద మధ్యాహ్న భోజనం, రాత్రికి కేతిరెడ్డిపల్లె గ్రీన్ కన్వెన్షన్ వద్ద బస. మొయినాబాద్ వద్ద మీటింగ్‌ల

27న కేతిరెడ్డిపల్లె నుంచి పాల్ గుట్ట, చేవెళ్ల వరకు పాదయాత్ర. మల్కాపురం వద్ద మధ్యాహ్న భోజనం, రాత్రికి చేవెళ్ల మోడల్ ఎన్.హెచ్ కాలనీ వద్ద బస. చేవెళ్ల వద్ద మీటింగ్

28న చేవెళ్ల ఎన్.హెచ్ కాలనీ నుంచి మిర్జాగూడ, మన్నెగూడ వరకు పాదయాత్ర. మన్నెగూడ క్రాస్ రోడ్డు వద్ద మీటింగ్.

29న మన్నెగూడ క్రాస్ రోడ్డు నుంచి శివారెడ్డిపేట,వికారాబాద్, మందనపల్లి వరకు పాదయాత్ర. వికారాబాద్ సమీపంలోని డెంటల్ కాలేజీలో మధ్యాహ్న భోజనం, రాత్రికి మందనపల్లిలో రాత్రి బస. వికారాబాద్ వద్ద మీటింగ్.

30న మందనపల్లి నుంచి మోమిన్ పేట్ వరకు పాదయాత్ర, మోమోన్ పేట్ ఏఐఆర్ గార్డెన్ వద్ద రాత్రి బస. మోమిన్ పేట క్రాస్ రోడ్డులో మీటింగ్.

31న మోమిన్ పేట్ నుంచి సదాశివ పేట్ వరకు పాదయాత్ర. సదాశివ్ పేటలో రాత్రి బస. మీటింగ్ సదాశివపేట క్రాస్ రోడ్డులో.

సెప్టెంబర్ 1న సదాశివపేట నుంచి సంగారెడ్డి వరకు పాదయాత్ర. సంగారెడ్డి స్టేడియంలో రాత్రి బస. మీటింగ్ సంగారెడ్డి క్రాస్ రోడ్డుతోపాటు అంబేద్కర్ విగ్రహం వద్ద కూడా మీటింగ్.

2న సంగారెడ్డి నుంచి సుల్తానాపూర్ వరకు పాదయాత్ర, సుల్తానాపూర్ లో రాత్రి బస. ప్రజలతో ముఖాముఖి.

3న సుల్తానాపూర్ నుంచి జోగిపేట్ వరకు పాదయాత్ర, రాత్రి జోగిపేట్ లో బస. జోగిపేట హనుమాన్ విగ్రహం వద్ద మీటింగ్.

4న అన్నాసాగర్ నుంచి చింతకుంట, చిట్కుల్,ధుంపలకుంట,రంగంపేట వరకు పాదయాత్ర. రాత్రి బస, మీటింగ్ రంగంపేట.

5న రంగంపేట నుంచి సంగయ్యపేట్, చిన్న ఘన్ పూర్, పోతంశెట్టిపల్లె క్రాస్ రోడ్డు వరకు పాదయాత్ర. పోతంరెడ్డి క్రాస్ రోడ్డు వద్ద మీటింగ్.

6న పోతంశెట్టి పల్లె క్రాస్ రోడ్డు నుంచి మెదక్ వరకు పాదయాత్ర. మెదక్ పట్టణంలో మీటింగ్

పోటెత్తిన రావిర్యాల

మొదటిపేజి తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన భూములను తెరాస ప్రభుత్వం లాక్కుంటోందని ఆరోపించారు. పేదలకు రూ.2నుంచి 5లక్షలు చెల్లించి భూములు లాక్కుని వాటిని పారిశ్రామిక వేత్తలకు రూ.కోట్లకు అమ్ముకుం టున్నారని ధ్వజమెత్తారు. హుజూరాబాద్‌లో తప్ప ఎక్కడా దళితబంధు అడగకుండా చేస్తున్నారని విమర్శించారు. ఏడేళ్లలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో మంత్రి కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణికం ఠాగూర్, సీనియర్ నేతలు మల్లు రవి, కోదండరెడ్డి, దాసోజు శ్రవణ్, అద్దంకి దయాకర్ తదితరులు బహిరంగ సభకు హాజరయ్యారు. భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులతో రావిర్యాల జనసంద్రంగా మారింది.

ఇంక దొరకని మహిళ ఆచుకి

మొదటిపేజి తరువాయి

కెమెరాలు పని చేయకపోవడం పోలీసులకు తలనొప్పిగా మారింది. అయితే ఉన్న కెమెరాలోనే ఆమె విజువల్స్ కోసం పోలీసులు తీవ్ర స్థాయిలో అన్వేషిస్తున్నారు. మొత్తానికి గాంధీ ఆస్పత్రిలో ప్రతి ఫ్లోర్‌తోపాటు అన్ని గదులను జల్లెడ పడుతూ ఆమె కోసం వెతుకుతున్నారు

యువతిపైఅత్యాచారం

మొదటిపేజి తరువాయి

కిడ్నాప్ చేసి.. పహాడీషరీఫ్‌లో ఆమెపై బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డారు. వారి చెర నుంచి బయటపడిన బాధిత యువతి పోలీసులను ఆశ్రయించడంతో విషయం వెలుగుచూసింది. కేసు నమోదు చేసుకున్న సంతోష్‌నగర్ పోలీసులు సీసీటీవీ ఫుటేజ్‌ల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

దళితుల అభ్యున్నతి కోసం పోరాడుతా

మొదటిపేజి తరువాయి

అంబేద్కర్ కి నివాళులు అర్పించిన అనంతరం జమ్మికుంట పట్టణంలోని భాజపా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చరిత్రలో ఎప్పుడూ ప్రజలు పోరాటం చేసినవాళ్లనే గుర్తుంచుకుంటారన్నారు.అందుకే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చినా వారికి ఆ పేరు దక్కలేదన్నారు. టీఆర్ఎస్ కే తెలంగాణ తెచ్చిన పేరు వచ్చిందన్నారు. దళిత బంధు విషయంలోనూ పోరాటం చేస్తున్న మనకే పేరువస్తుంది తప్ప.. కేసీఆర్ కు మాత్రం రాదన్నారు. దళితుల ఓట్ల కోసమే దళిత బంధు వస్తుంది కాబట్టి.. దానికి కారణమైన నన్ను మాత్రమే గుర్తుంచుకుంటాము అని చెప్పిన మీ అందరికీ కృతజ్ఞతలు అని చెప్పారు. నాయకులకు సొంత ప్రయోజనాలుండొచ్చు కానీ.. ఏదైనా అంశంలో బరిగీసి కొట్లాడే శక్తి ప్రజలకు మాత్రమే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. అందుకే నాతో పాటు ఉన్న వాళ్లు నాయకులంతా వెళ్లిపోయినా.. ప్రజలంతా నా వెంటే ఉన్నారన్నారు. పాలకుడు ఎప్పుడు కూడా ప్రజలపై ప్రేమతో సమస్యలు పరిష్కరించరు. దళిత బంధు కూడా అలాంటిదేనని అన్నారు. హుజురాబాద్ దళితుల ఓట్ల కొల్లగొట్టి.. నా గొంతు పిసికేందుకే ఈ పథకం తెచ్చాడని అన్నారు. 38 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తి కేసీఆర్. దళితులే పేదరికంలో ఉన్నారని ఆయనే ఎన్నోసార్లు చెప్పారన్నారు. దళితుల చేతిలో అధికారం ఉంటేనే పరిష్కారం దొరకుతుందని చెప్పిన వ్యక్తి కూడా కేసీఆరే అన్నారు. తెలంగాణ వస్తే తొలి ముఖ్యమంత్రి దళితుడేనని, మాట తప్పితే తల నరుక్కుంటా తప్ప మాట తప్పనన్నాడు. కానీ.. తలనరుక్కోకుండానే మాట తప్పాడన్నారు. మూడు ఎకరాల భూమి అన్నప్పుడే.. పంచేందుకు భూములు లేవని ఆనాడే చెప్పాం. భూములు సోషల్ స్టేటస్ గా, ఓ ధైర్యంగా భావిస్తారు. అలా ఇస్తే మంచిదేనని భావించాం అన్నారు. ఈ రాష్ట్రంలో 15 లక్షల పేద దళితులున్నారు. వారందరికీ మూడెకరాల భూమి ఇవ్వాలంటే 45 లక్షల ఎకరాలు కావాలి. ఇది సాధ్యం కాదని తెలిసే.. కేసీఆర్ ఆ హామీ ఇచ్చినట్లుందన్నారు. పూర్వం రాజుల కోటల చుట్టు.. కందకాలు తవ్వించి నీళ్లు నింపి మొసళ్లను రక్షణగా వదిలేవారు. అలాంటి కోటలపై దాడి చేయాలంటే ఉడుముల మూతికి తేనె రాసి కోట గోడపైకి తాళ్లతో విసిరి శత్రువులు ప్రవేశించేవారు. ఇప్పుడు హుజురాబాద్ లో గెలిచేందుకే ఉడుముల మూతికి తేనే రాసినట్లుగా దళితబంధు అంటున్నారని తెలిపారు. నాలుగేళ్లలో రాష్ట్రమంతటా దళిత బంధు అంటున్నాడు. ఈ హామీ ఎవరిని మోసం చేసేందుకు.. నాలుగేళ్లు కాదు కదా.. 40 ఏళ్లైనా.. దళితులందరికీ ఇచ్చేంత డబ్బులు ప్రభుత్వం దగ్గర లేవన్నారు. నేను ఆర్థిక మంత్రిగా చేసాను. నాకు బడ్జెట్ గురించి తెలుసు. ఏటా 60 వేల కోట్లు అప్పులకు, మరో 40 వేల కోట్లు జీత భత్యాలకు, 15 వేల కోట్లు రైతుబంధు, మరో 15 వేల కోట్లు కరెంట్, బియ్యం సబ్సిడీ కోసం, 10 వేల కోట్లు ఇతర ఖర్చులకు పోగా బడ్జెట్ లో మిగిలేదెంత అని ప్రశ్నించారు. మీ దగ్గర నిజంగానే డబ్బులుంటే... మధ్యాహ్నం భోజనం వండే వంటవాళ్లకు ఎందుకు బిల్లులు ఇవ్వడం లేదన్నారు. కాంట్రాక్టు వర్కర్లకు, ఇతర వర్కర్లకు ఎందుకు జీతాలివ్వడం లేదన్నారు. దళితులకు సాయం చేస్తామంటే మేమెవరము ఆపము. ఆపితే మీరే కోర్టులో కేసులు వేసి ఆపిస్తావు కావచ్చు అని చెప్పారు. దళితుల కష్టాల తెలిసినోళ్లెవరూ ఆ కుట్రలు చేయరన్నారు. హుజురాబాద్ లో ఇప్పుడు ఏ సమస్య లేకుండా అన్ని తీర్చుతున్నామని చెబుతున్నారు. నా మీద విమర్శలు చేస్తున్న మంత్రులార్లారా... ఎమ్మెల్యేల్లారా.. మీ మీ నియోజకవర్గాల్లో దళితబంధు ఇప్పించే దమ్ము మీకుందా, మాలాగే కుల సంఘాలు, ఇతర సమస్యలు తీర్చే దమ్ము మీకుందా అని వ్యంగ్యంగా మాట్లాడారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగడం ఈ రాష్ట్రానికి అరిష్టమని ఇప్పటికే నేను చెప్పానన్నారు. నాతో తిరుగుతున్న వారికి ఏదైనా ప్రభుత్వ పరంగా ఉద్యోగమో, కాంట్రాక్టు ఉద్యోగమో ఉంటే వారిని బెదిరిస్తున్నారని ఆవేదన చెందారు. ప్రతి ఊరిలో మఫ్టీలో ఉన్న పోలీసులను తిప్పుతున్నారు. టిఫిన్ చేస్తుండగా నాతో పాటు ఫోటో తీయించుకున్న ఓ నాయకుడు సోషల్ మీడియాలో ఆ ఫోటో పెట్టుకుంటే.. ఆ నాయకున్ని బెదిరించి కండువా కప్పారన్నారు. రెండు రోజులు నాతో ఎవరైనా తిరిగితే చాలు.. వాళ్లు... గాలం వేసి పట్టుకుపోతున్నారని తెలిపారు. ఇదే విధంగా తెలంగాణ ఉద్యమ సమయంలో ఆనాటి పాలకులు చేస్తే మనకు ఒక్క నాయకుడన్నా మిగులునా అని అన్నారు. కేసీఆర్ చెప్పగానే బానిసల్లాగా పనిచేస్తున్న అధికారుల్లారా, పోలీసుల్లారా, నాయకులారా.. ఓసారి ఆలోచించండన్నారు. నాకు ఇబ్బంది అవుతుండొచ్చు.. కానీ... ఇది ఇంతటిదో ఆగదని గుర్తుంచుకోండన్నారు. ఏనాడో ఓనాడు మిగతా నేతలకు కూడా నాలాంటి పరిస్థితే వస్తే మీరు గిలగిల కొట్టుకుంటారన్నారు. హుజురాబాద్ చైతన్యవంతమైన గడ్డ కాబట్టి మేము తట్టుకుంటున్నాము కానీ.. మీకు ఈ పరిస్థితి వస్తే మాత్రం ఖతమై పోతారన్నారు. ప్రేమకు ఇక్కడి ప్రజలు లొంగుతారు తప్ప.. బెదిరిస్తే మాత్రం ఎదిరిస్తారు ఇక్కడి ప్రజలు అన్నారు. పది లక్షలు వస్తాయన్న నమ్మకంలేదు. ఒకవేళ వచ్చినా.. దానికి కారణం ఈటల రాజేందర్ అని గుర్తుంచుకోండన్నారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకండి. మీ కోసం నేనున్నానని మరిచిపోకండన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ బావుటాను ఎగరివేసిన బిడ్డను నేను. నయీం చంపుతానన్న బెదరని వాన్ని నేను అని చెప్పారు. నేనో మామూలు మనిషిని. కానీ.. ఏనాడు కూడా డబ్బులు పెట్టకుండానే నన్ను గెలపించారన్నారు. తెలంగాణ ఉద్యమ పుణ్యాన్నే నేను ఎమ్మెల్యేనయ్యాను. ఆ తర్వాత మీ ప్రేమ పొందేలా పనిచేసి మళ్లీ మళ్లీ గెలిచానన్నారు. రాజకీయ నేతల్లారా, ప్రజాస్వామిక వాదుల్లారా.. ఇన్ని కోట్లు ఖర్చు పెట్టడానికి ఎక్కడి నుంచి వస్తున్నాయని ఆలోచించండి. ఇప్పటికే 192 కోట్లు ఖర్చుచేసారు. ఇంకో 4-5 వందల కోట్లు ఖర్చు చేస్తారట.. ఇవన్నీ ఎక్కడి నుంచి వస్తున్నాయి. డబ్బుంటేనే సర్పంచి, ఎమ్మెల్యే, ఎంపీలయ్యే పరిస్థితి వస్తే.. ఇకపై సామాన్యులు నాయకులెలా అవుతారన్నారు. ఎన్ని కోట్లు ఖర్చు చేసినా ధర్మమే గెలుస్తుందన్న తీర్పునిచ్చి హుజురాబాద్ ప్రజలు ప్రజాస్వామ్యాన్ని బతికించాలన్నారు. నేను గెలవడమంటే.. అది నా గెలుపు కాదు.. మీ అందరి గెలుపన్నారు. రేపటి అసెంబ్లీలో మీ అందరి గొంతునౌతానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభగాలన్న, ఎస్సిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మెడి రమణ, జిల్లా అధ్యక్షులు సునీల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, పుల్లూరి కుమార్, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర, నియోజకవర్గ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఐక్య ఉద్యమం

నర్సంపేట, నేటిధాత్రి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం అం రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా కలిసి ఉద్యమిస్తామని ఎంసిపిఐయు కేంద్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు మోడేం మల్లేష్, సామాజిక ఉద్యమకారుడు జనగాం కుమారస్వామి, బి ఎస్ పి డివిజన్ అధ్యక్షుడు డేగల శ్రీనివాస్, స్వేరో రాష్ట్ర నాయకుడు చింత సదానందం, రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సొమిడి శ్రీనివాస్, ఆర్ పిఐ, డి బి ఆర్ పి నాయకులు జన్ను సాంబయ్య, ఇమ్మడి బాబు అన్నారు.ఎంసిపిఐయు ఆధ్వర్యంలో పేదలకు ఇళ్లు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం నిర్బంధం అనే అంశంపై అఖిలపక్ష ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా నాయకుడు కుసుంభ బాబురావు అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది.దీనికి హాజరైన వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వ యంత్రాంగం అది విస్మరించి ప్రభుత్వ భూములను కొల్లగొట్టే వారికి వత్తాసు పలకడం ప్రశ్నించిన ఉద్యమకారులు పేదలపై అక్రమ కేసులు బనాయించడం భయభ్

నేటిధాత్రి

జిల్లాల అనుబంధం

గురువారం 19-08-2021

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి: సియం సహాయ నిధి ఎన్నో నిరుపేద కుటుంబాల ఆరోగ్యానికి అండగా ఉంటుంది. సీఎమ్ఆరఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ వరంగల్ పశ్చిమ నియెజకవర్గనికి చెందిన పలువురు ఆనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వడంతో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ను కలిసి వారి ఆర్థిక ఇబ్బందులు ఆరోగ్య పరిస్థితులను వివరించడంతో తక్షణమే స్పందించిన చీఫ్ విప్ వినయ్ భాస్కర్ సియం సహాయ నిధి నుండి చెక్కులను మంజూరు చెపించి ఈరోజు హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ లో లబ్దిదారులకు ఐదుగురికి 8,50,000 వేల రూపాయల చెక్కులను అందించడం జరిగింది..

సాకీ కుంటలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై కొరడా

- కలెక్టర్ అదేశాలమేరకు 46 మందికి నోటీసులు జారీ చేసిన తహసిల్దార్.
- 7రోజుల్లో సమాధానం ఇవ్వాలి లేకుంటే చర్యలు తీసుకుంటాం.
- నేటిధాత్రి అక్షరాలు ప్రజల పక్షమే మరోసారి రుజువైంది.
- కాలేశ్వరం గ్రామస్తుల్లో ఆనందం, జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు.
- కాలేశ్వరం లో మరిన్ని ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై కలెక్టర్ మరింత దృష్టి పెట్టాలి.మండల ప్రజలు .

మహాదేవపూర్,నేటిధాత్రి: కాళేశ్వరం లో భూ ఆక్రమణలకు గురి అయిన చెరువు శిఖం మింగేసి అక్ర మకట్ట డాల ని జూన్ మూడవ తేదీన నేటి ధాత్రి దినపత్రిక ఆక్రమణ కు గురైన సాకీ కుంటాపై వరుస కథ నాలను ప్రచురించడం జరిగింది సాకి కుంట పై నేటిదాత్రి కథనాలను స్పందించిన జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య స్థానిక తాసిల్దార్ కు సాకీ కుంట సర్వేకు ఆదేశించడం జరిగింది నేటి ధాత్రి లో ప్రచురించిన కథనానికి మూడు రోజుల విరామం తర్వాత జూన్ 5న స్థానిక తాసిల్దార్ సాగి కుంట సర్వే నిర్వహించి జిల్లా కలెక్టర్ కు నివేదికలు సమర్పించడం జరిగింది. తహసిల్దార్ నివేదికను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సాకి కుంట ను ఆక్రమించుకున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించడం తో స్థానిక తహసీల్దార్ బుధవారం రోజున సాకి కుంటాను6 ఆక్రమించుకున్న 46 వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. వీటిలో ముగ్గురు నోటీసులను తీసుకునేందుకు నిరాకరించడం జరిగింది.భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాలేశ్వరం గ్రామంలో ప్రభుత్వ సర్వే నెంబర్ 141 లో ఉన్నటువంటి శిఖరం చెరువు ఆక్రమణకు గురికావడంతో నేటి ధాత్రి దినపత్రిక లో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున ఆక్రమించుకున్నారని వరుస కథనాలను ప్రచురించడం జరిగింది నేటి ధాత్రి ప్రచురించిన కథనాలకు జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే సాకికుంట సర్వే చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించడం జరిగింది జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ సర్వే తో కలిసి సాకి కుంటాను సర్వే చేసి ప్రభుత్వ భూమి లో ఎంత మంది ఆక్రమించుకున్నారు నివేదికను రూపొందించి జిల్లా కలెక్టర్ కు సమర్పించడం జరిగింది. తహసిల్దార్ సమర్పించిన నివేదికను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య శిఖం భూమి ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుంటూ నోటీసులు జారీ చేయాలని ఆదేశించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం ప్రభుత్వ భూ ఆక్రమణ చట్టం 1905 సెక్షన్ 7 ప్రకారం సాకి కుంట శిఖరం చెరువులో 46 మంది అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి 7 రోజుల్లో లిఖితపూర్వకంగా భూమికి సంబంధించిన ఆధారాలతో తాసిల్దార్ కార్యాలయానికి సమర్పించుకోవాలి అని లేనియెడల శిఖం భూమి ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని నోటీసులో తెలపడం జరిగింది. చికెన్ భూమిలో ఆక్రమించుకున్న 46 వ్యక్తుల్లో ముగ్గురు వ్యక్తులు నోటీసులను తిరస్కరించడం జరిగింది.

నోటీసుల జారీ తో గ్రామస్తుల్లో ఆనందం, జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు:

గ్రామంలోని ప్రధాన రహదారి వైపున సాకీ కుంట శిఖరం రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకులు కుమ్మక్కై పెద్ద మొత్తం గ్రామంలోని వందల ఎకరాల వ్యవసాయానికి నీటిని నీటిని అందించిన సాకి కుంట గ్రామస్తులు చూస్తుండగానే ఇటు రాజకీయ నాయకుల అండదండలు రెవెన్యూ అధికారుల సహాయంతో పెద్ద మొత్తాల ఆక్రమణకు గురై చూస్తుండగానే ఒక కాలనీల మారిపోయింది అమాయక గ్రామస్తులు ఎందరో నివాసము లేని నిరుపేదలు పలుమార్లు ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టినప్పటికీ వారికి నివాస స్థలాలు అందించలేకపోయింది కానీ సాక్షి గుంట పెద్ద మొత్తాన్ని రూపాయలు చేతులు మారి కొద్దిరోజుల్లోనే బడా బాబుల చేతిలోకి వెళ్ళిపోయి కాలనీగా మారిపోతుంటే పలుమార్లు గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన స్పందించకపోవడంతో చేసేదేమీలేక గ్రామస్తులు చూస్తూ ఉండిపోయారు. సాతి కుంట జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య నేటి ధాత్రి లో ప్రచురించిన కథనాలపై స్పందించడం సాకి కుంట సర్వేకు ఆదేశించడం ఈరోజు కలెక్టర్ ఆదేశాలతో అక్రమ కట్టడాలు నిర్మించిన వారి పై కొరడా కురిపిస్తూ నోటీసులు జారీ చేయడంతో గ్రామస్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రక్షణ జిల్లా కలెక్టర్ చర్యలపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామానికి ఎంతో అవసరం గా ఉన్న చెరువు ను కబ్జాకు గురిచేసి అక్రమ కట్టడాలు నిర్మించిన వారిపై కఠినంగా వ్యవహరించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు కోరుతున్నాను.

కాళేశ్వరం తో పాటు మండలంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై సాకీ కుంట చర్యలు తీసుకోవాలి. మండల ప్రజలు:

కాలేశ్వరం లోని సాచి కుంట మంగలి కుంట తో పాటు సర్వేనెంబర్ 129 లో పెద్ద ఎత్తున అక్రమ కట్టడాలు నిర్మించి అలాగే పలు వెంచర్ లను కూడా ఏర్పాటు చేసి విక్రయించడం జరిగిందని ప్రభుత్వానికి అలాగే పేద ప్రజలకు అవసర రిత్యా ఉపయోగించుకోవాల్సి న ప్రభుత్వ భూమిని కబ్జాకోరులు రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో పెద్దఎత్తున కట్టడాలను నిర్మించారని ఇప్పటికీ ఆ యొక్క కట్టడాలపై రెవెన్యూ శాఖ దృష్టి సారించడం లేదని కాళేశ్వరం లోని సర్వేనెంబర్ 129 పెద్ద ఎత్తున ప్రభుత్వ భూమి కలిగి ఉన్న సర్వేనెంబర్ అని ఈ యొక్క సర్వే నెంబర్లు ఇతర రాష్ట్రాలకు మరియు ఇతర జిల్లాలకు చెందిన వారు స్థానిక నాయకుల ప్రోద్బలంతో ప్రభుత్వ భూములను వెంచర్ గా మార్చి పెద్ద మొత్తాన్ని అక్రమ నిర్మాణాలు ఏర్పాటుచేసి విక్రయించడం జరిగిందని అలాగే ఇప్పటి వరకు వెంచర్లకు ప్రభుత్వ మరియు ఫారెస్ట్ భూములను రహదారులుగా ఏర్పాటు చేసుకునే ప్రయత్నం కొనసాగించడం జరుగుతుందని అలాగే మహదేవ్పూర్ మండల కేంద్రంలో 600 బంజర్ మండల కేంద్రంలో పెద్ద మొత్తంలో ప్రభుత్వ భూమి కలిగి ఉన్న సర్వే నెంబర్ కావడం ఈ యొక్క సర్వే నంబర్లు వందల ఎకరాల ప్రభుత్వ భూమి మండల కేంద్రానికి రెండు భాగాల వైపు ఉండడం మండల కేంద్రం నుండి కాటారం వెళ్లే రహదారి వైపు ఎక్కువ శాతం 600 సర్వే నెంబర్ కలిగి ఉన్న ప్రభుత్వ భూమి ఉండడం తో స్థానిక నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించి ఇప్పటికీ పెద్ద ఎత్తున అక్రమ కట్టడాలను నిర్మించడం జరిగిందని అలాగే పలువురు ప్రభుత్వ భూమిని అక్రమ గురిచేసి ఇతర ప్రాంతాలకు చెందిన వారికి విక్రయించి పెద్ద ముత్తన్న వసూలు చేసుకోవడం జరిగిందని సిక్స్ హండ్రెడ్ బండి రైలు అక్రమ నిర్మాణాలపై మండల కేంద్రానికి సంబంధించిన పలువురు స్థానిక తహసిల్దార్ కు అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు కూడా చేయడం జరిగిందని కానీ తాసిల్దార్ మాత్రం ఫిర్యాదులకు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తూ కట్టడాలు పూర్తయ్యేవరకు చర్యలకు నిరాకరించడం వెనుక ప్రజల్లో పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తమవుతున్నాయి జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 600 లో సర్వే ఆదేశించి ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకునేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గవర్నర్ మాతృమూర్తి కృష్ణ కుమారికి నివాళులర్పించిన మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్ ,నేటిధాత్రి: బుధవారం నాడు తెల్లవారుజామున మరణించిన రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ తల్లి కృష్ణ కుమారి భౌతికకాయంపై హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో ఉదయం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. తల్లి మరణంతో శోక సముద్రంలో ఉన్న గవర్నర్ కు, ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గవర్నర్ మాతృమూర్తి కృష్ణ కుమారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇవ్వాలని ఆయన భగవంతుని ప్రార్థించారు.

కానిస్టేబుల్‌ను సన్మానించిన సీఐ మహేందర్ రెడ్డి

కాజీపేట, నేటిధాత్రి: పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కే. హేమ కుమార్ ఇటీవల పోలీసు సేవా పథకానికి అందుకోగా బుధవారం సీఐ గట్ల మహేందర్ రెడ్డి హేమ కుమార్‌ను అభినందించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వరంగల్ పోలీసు కమిషనర్ డా. తరుణ్ జోషి సమక్షంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ చేతుల మీదుగా సేవా పథకాన్ని హేమ కుమార్ అందుకున్నారు. ఈమేరకు హేమ కుమార్ ను సీఐ కాజీపేట పోలీస్ స్టేషన్ లో సిబ్బంది సమక్షం లో ఘనంగా సన్మానించారు. సీఐతో పాటు సహచర సిబ్బంది హేమ కుమార్ ను శాలువాలు కప్పి, పుష్పగుచ్చాన్ని అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంకట కృష్ణ, సాంబయ్య, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ 371వ జయంతి వేడుకలు

హనుమకొండ,నేటిధాత్రి: బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని హన్మకొండ లో గల అతిధి దివ్యాంగుల ఆశ్రమం నందు జై గౌడ ఉద్యమం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పండ్లు మరియు బియ్యం పంపిణీ చేశారు. జై గౌడ జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుజై గౌడ్ జాతీయ ప్రధాన కార్యదర్శి చిర్ర రాజు గౌడ్ మరియు కాకతీయ విశ్వవిద్యాలయం ఉద్యమకారులు కిరణ్ గౌడ్ ర్నురల్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు అంజయ్య గౌడ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర వెంకట్ నర్సయ్య గౌడ్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు చిర్ర సుమన్ గౌడ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు భోమ్మగాని వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు మార్క సంతోష్ గౌడ్, చిర్ర అశోక్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్నున్నురు రాకేష్ గౌడ్, జిల్లా నాయకులు సమకూరి, రాములు గౌడ్ పంజాల గణేష చిర్ర శేషాచలంహసన్పర్తి మండల అధ్యక్షుడు చిర్ర రాజేష్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ చలాన్లను వెంటనే చెల్లించాలి

కాజీపేట,నేటిధాత్రి: వాహనదారులు తమ వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందని కాజీపేట ట్రాఫిక్ ఎస్సై హమీద్ హెచ్చరించారు. బుధవారం కాజీపేటలో ఆయన వాహనాలను సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ చలాన్లు ఉన్న వాహనాలను గుర్తుంచి ఆన్లైన్ లో కట్టించారు. అనంతరం ఎస్సై హమీద్ మాట్లాడుతూ వాహనదారులు జరిమానాలు చెల్లించకుండా నిర్లక్ష్యం తో వ్యవహరించడం సరైందికాదని అన్నారు. వాహనదారులు తమ వాహనాలపై చలాన్లు ఉన్నాయో లేవో చెక్ చేసుకొని వెంటనే ఆన్లైన్ లో కట్టేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రంజిత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

లావణ్య హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి,నేటిధాత్రి: హన్మకొండ లోని,బాలసముద్రం లో డాక్టర్. నవీన్ కుమార్ సారథ్యం లో నూతనంగా ఏర్పాటు చేసిన లావణ్య హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి శాసనసభ సభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ముందుగా డాక్టర్ నవీన్ కి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల ఎంపీపీ రెడ్డి మల్ల రెడ్డి,జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి,చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సాంబయ్య

కాజీపేట,నేటిధాత్రి: నూతన ఎస్సైగా బి. సాంబయ్య బుధవారం బాధ్యతలను చేపట్టారు. కాజీపేట పోలీస్ స్టేషన్ లో సిబ్బంది కొరత ఉండడంతో సీపీ తరుణ్ జోషి సాంబయ్యను వీఆర్ నుంచి కాజీపేట కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిఐ గట్ల మహేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పులమొక్కను అందించారు.

ఎంపీఓ ప్రకాష్‌ను పరామర్శించిన సారంగపాణి

నల్లబెల్లి,నేటిధాత్రి: నల్లబెల్లి మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో నర్సంపేట లోని వారి స్వగృహానికి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భానోత్ సారంగపా ణి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ పాలెపు రాజేశ్వరరావు, మేడిపల్లి సర్పంచ్ తిరుపతి ఉన్నారు.

దొంతి మాధవరెడ్డికి బొకేను అందజేస్తున్న బూడిగే సతీష్

గూడూరు,నేటిధాత్రి: ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, నర్సంపేట మాజీ శాసన సభ్యులు ఏఐసిసి మెంబర్ దొంతి మాధవ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా హన్మకొండలోని అయన స్వగృహంలో కలసి బొకేను అందజేస్తున్న గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బూడిగే సతీష్. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశాడని,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,పేదల పెన్నిధి,నిత్యం ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటు,కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ న్న దొంతి మాధవరెడ్డి ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,కాంగ్రెస్ పార్టీకి మరెన్నో సేవాలాందించాలని గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగే సతీష్ అన్నారు.

నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి,నేటిధాత్రి: భూపాలపల్లి టౌన్ లోని శ్రీ భక్తఆంజనేయ స్వామి ఆలయ పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ఎంతో విశిష్టత కలిగిన శ్రీ భక్త ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని 22 లక్షల రూపాయలతో పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు ఇట్టి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇట్టి మహోత్తర కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొనలన్నారు.అదే విధంగా ఆలయ కమిటీ సభ్యులు కోరిన విదంగా ప్రాకారం, దుకాణాల సముదాయం నిర్మించడం కొరకు కావాల్సిన 40 లక్షల రూపాయలను కూడా మంజూరు చేయిస్తామని తెలిపారు.అనంతరం భూపాలపల్లి మెయిన్ రోడ్డు పై ఐసీఐసీఐ బ్యాంక్ దగ్గర కళ్యాణ్ బైక్ మెకానిక్ వర్క్స్ షాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ వెంకట రాణి సిద్దు,టౌన్ పార్టీ ప్రెసిడెంట్, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, నాయకులు, గండ్ర యువ సేన నాయకులు కార్యకర్తలు, మైనారిటీ నాయకులు జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎండోమెంట్ డిఈఓలు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

భీమదేవరపల్లి నేటిదాత్రి: భీమదేవరపల్లి మండలం లోని కొత్తకొండ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బుర్ర సమ్మయ్య గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ జయ ంతి వేడు కలు ఘనంగా నిర్వహి ంచినారు. జయంతి వేడుక లను ఉద్దేశించి చెప్యాల ప్రభాకర్ మాట్లాడుతూ మొఘ లుల అరాచ కాలు. దోపిడి వ్యతిరే కం గా పోరాటం చేస్తూ ప్రత్యా మ్నా య సైన్యం ఏర్పాటు చేసుకొని ఎర్రకోట ను ఏలుతున్న మొఘ లుల ప్రభుత్వంపై పోరా టం చేయుటకు బయల్దేరిన సర్దార్ పాపన్నను దుండగులు హత్య చేసినారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ఉపాధి నిమి త్తం ఆరోజుల్లోనే పనికి ఆహార పథకం ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చిన గొప్ప మానవతావాది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాపన్న చిత్రపటానికి కొత్తకొండ వీరభద్రస్వామి చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి పూలమాలవేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు తాళ్ల తిరుపతి. సింగం తిరుపతి. కోతి రవీందర్. ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్. సర్పంచి దూడల ప్రమీల సంపత్. ఎర్రోజు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

జనహృదయ నేత దొంతి మాధవరెడ్డికి జన్మ దిన శుభాకాంక్షలు

చెన్నారావుపేట-నేటి ధాత్రి: బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి నర్సంపేట్ అభివృద్ధి ప్రదాత ఏఐసీసీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గౌరవ దొంతి మాధవ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా చెన్నారావు పేట్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ చేశారు అదేవిధంగా స్వీట్స్ అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంద యకయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు తల్లపెల్లి నర్సయ్య సర్పంచులు సిద్దేన రమేష్ తూటి పావని రమేష్ సుజాత సారంగం భద్రు నాయక్ భాస్కర్ ఎంపీటీసీ స్వరూప ఓదేలు నాయకులు పోలేపెళ్లి భిక్షపతి కూస సుదర్శన్ పటేల్ మండల యూవనాయకులు నన్నెబొయిన రమేష్ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న మేకల సదయ్య లింగగిరి పాత మొగ్దుమ్ పురం ఎల్లయగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు చిందం కుమార్ ననుమస వీరస్వామి నర్సు నాయక్ బాణోత్ రమేష్ లింగగిరి మాజీ సర్పంచ్ గణేష్ మాజీ ఉప సర్పంచ్ కరుణాకర్ మహేందర్ లక్క కుమార స్వామి బాణోత్ ధన్ సింగ్ బొల్లే పల్లి మల్లాస్వామి మలోత్ బాలాజీ ప్రశాంత్ తేజవత్ రాజు అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

న్యూ మోనియా వ్యాక్సినేషన్ ప్రారంభం

దామెర నేటి ధాత్రి: మండల కేంద్రంలోని పి హెచ్ సి లో ప్రభుత్వం సరఫరా చేసిన న్యూ మోనియా ఉచిత వ్యాక్సినేషన్ ను ప్రారంభించిన ఎంపీపీ కాగితాల శంకర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆరు వారాల నుండి తొమ్మిది నెలల వయస్సు ఉండే పిల్లలకు ఈ టీకాను వేయడం ద్వారా న్యుమోనియా వ్యాధి రాదని అన్నారు. ప్రభుత్వం ఒక డోస్ కు 3600 రూపాయల విలువ చేసే ఈ టీకాను ఉచితంగా అందిస్తుందని అన్నారు , ఈ కార్యక్రమంలో,డాక్టర్ శిరీష పాల్గొన్నారు. పిహెచ్సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ జయంతి వేడుకలు

వీణవంక నేటి ధాత్రి: వీణవంక మండలం లో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..దొరల గడీలను బద్దలు కొట్టి, మొగలాయిల దౌర్జన్యాలను కూకటివేళ్లతో పెకలించి తెలంగాణ గడ్డపై బహుజన రాజ్య స్థాపన కోసం పరితపించిన యోధుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి. కృష్ణారెడ్డి వీణవంక మండల అధ్యక్షుడు రామిడి. ఆదిరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని నరేష్ నరసింహ రాజు సముద్రాల దామోదర్ రాధారపు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

రోడ్లపై చెత్త..గుమి గూడుతున్న కోతులు

కొత్తగూడ,నేటి ధాత్రి: గ్రామపంచాయతీ పరిధిలోని గుంజేడు వైపు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పంచాయతీ పాలకవర్గం చెత్త లేకుండా డోజర్ ట్రాక్టర్ తో నెట్టించి హరితహారం లో భాగంగా మొక్కలు సైతం నాటారు. ఇదిలా ఉంటే మండల కేంద్రంలోని పలువురు వ్యాపారులు తమ దుకాణాల్లో వెళ్లే చెత్తను పంచాయతీ ట్రాక్టర్ల లో వెయ్యకుండా తీసుకువెళ్లి రోడ్లకు ఇరువైపులా వేయడం వల్ల కోతులు గుమికుడుతూ అటు వైపు వెళ్లే పాదచారులను, మహిళల వెంట కోతులు పడుతూ గాయపరుస్తూన్న సంఘటనలు ఉన్నాయి. గ్రామపంచా యతీ పాలకవర్గం ఎన్నిసార్లు చెప్పినా వ్యాపారులు పెడచెవిన పెడుతున్న ట్లు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ తెలంగాణ ప్రభుత్వం చెత్త వేసేందుకు ప్రత్యేకంగా డంపింగ్ యార్డ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసింది.చెత్తను తరలించేందుకు ప్రత్యేకంగా ట్రాక్టర్ ను సైతం ఏర్పాటు చేసింది.ప్రతిరోజు ట్రాక్టర్లో చెత్త తీసుకెల్లి డంపింగ్ యార్డ్ లో వేయడం జరుగుతుంది.కానీ కొందరు వ్యాపారస్తులు మాత్రం రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారం, కుళ్ళిపోయిన కూరగాయలు చికెన్ సెంటర్ వ్యర్థాలు వేయడం వలన దగ్గరలోని ప్రజలకు మురుగు వాసన రావడంతో పాటు కు వెళ్లాల్సిన పాదచారులు కోతుల బారినపడి గాయాలపాలు అవుతున్నారు. రోడ్లపై చెత్త వేసే వ్యాపారులు, ప్రజలు ఇప్పటికైనా మారితే బాగుంటుందనే ఆలోచనలు రాక మానడం లేదు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దొంతి జన్మదిన వేడుకలు

దుగ్గొండి,నేటిధాత్రి: మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొల్లూరి రాజు ఆధ్వర్యంలో దుగ్గొ ండి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిం చారు. నర్సంపేట యూ త్ కాంగ్రెస్ ఆధ్వర్య ంలో జరిగిన జన్మదిన వేడు కలకు ముఖ్య అతిథిలుగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రాళ్ల బాబు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వలస రాం మూర్తి,వెంకటాపురం సర్పంచ్ ఇంగోలి రాజేశ్వరరావు, గిర్నీబావి సర్పంచ్ కుస రాజు,సీనియర్ నాయకుడు హింగే రామారావు,హింగే బుజంగరావు,బీసీ సెల్ మండల అధ్యక్షులు తొగరు వెంకటేశ్వర్లు,వెంకటాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు పొగాకు వేకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు పొగాకు విగ్నేష్, తొగరు గోవర్ధన్,నరేందర్,గైని భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి పల్లా రాజేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం

వేలేరు నేటి ధాత్రి: రాష్ట్ర రైతు బంధు అధ్యక్షుడు ఎంఎల్ సి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాసంలో సీపీఐ గ్రామ కార్యదర్శి దామెర నరేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములు దళితులకు పంచాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంఎల్ సి పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతు ందని త్వరలోనే వేలేరు మండలంలో కూడా ఇవ్వడం జరుగుతుందని మండలంలో ఎక్కడా ప్రభుత్వ భూములు ఉన్నా రెవెన్యూశాఖ ఆధికారులతో సర్వే చేయించి అర్హులైన వారికి భూములు ఇప్పించే ప్రయత్నం చేస్తామని అన్నారు అనంతరం నరేష్ మాట్లాడుతూ మండలంలోని నిరుపేదలైన దళితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు మూడు ఎకరాల భూమి , 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు ఈకార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు గొల్లెన నాగరాజు,మునిగాల శివ,జి మైసయ్య,డి శ్రీను,ఏలూరి సావిత్రి,చిత్ర,చైతన్య, సంధ్య,సుజాత,కవిత,స్వరూప,అఖిల్ రాజు తదితరులు పాల్గొన్నారు .

ఇన్చార్జి కలెక్టర్ ఎస్పీలతో జిల్లాలో అభివృద్ధి శూన్యం

నేటిధాత్రి భూపాలపల్లి: యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ ప్రెస్ మీట్ నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా 11 అక్టోబర్ 2016 న అధికారికంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఉత్తర్వుల మేరకు జిల్లాలో మొత్తం 11 మండలాలు 574 రెవెన్యూ గ్రామాలను కలుపుకుని ఉందని ఉత్తర తెలంగాణ జిల్లాలో నల్ల బంగారం ఉత్పత్తిలో భూపాలపల్లి ఒకటి అలాగే కెటిపిపి ,ప్రసిద్ధ కాళేశ్వరం, వాటికి పెట్టింది పేరుగా ఉన్న ఈ జిల్లా ఈ రోజు కాంతివిహీనంగా మారుతుందని అన్నారు.ఇక్కడ ఉండబడిన ప్రజా ప్రతినిధులు వారి సొంత లాభం కోసమే అధికార టిఆర్ఎస్ పార్టీ భజన చేస్తున్నారు కానీ ప్రజ సంక్షేమం కోసం కానీ జిల్లా అభివృద్ధి కోసం కానీ పట్టించుకునే పరిస్థితి లేదని.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏం జరుగుతుందో కనీసం తెలుసా ఈ ప్రజా ప్రతినిధులకుకొత్త జిల్లాల ఏర్పాటుతోనే ప్రజలకు సువరిపాలన అందించగలము అని రాష్ట్రంలో 31 జిల్లాలుగా విడగొట్టారు.అందులో ఈ భూపాలపల్లి ఒకటి అప్పుడు ఈ ప్రాంత ప్రజలు చాల సంతోషాలతో నంబరాలు చేసుకున్నారు. కానీ అది మూడునాళ్ల ముచ్చటగా మిగిలిపోయింది.7,50,000 మంది జనసాంద్రత కలిగిన జిల్లాకు ఒక పర్మినెంట్ ఎస్పి.ఒక జిల్లా కలెక్టర్ లేకపోవడం చాలా సిగ్గుచేటు అని అన్నారు.పదకొండు మండలాలు కలిగిన జిల్లాకు ఇంచార్జ్ కలెక్టర్ భాద్యతలు నిర్వహించడం వలన ప్రజలకు సుపరిపాలన ఏ మేరకు అందుతుందో ఈ రాష్ట్ర ప్రభుత్వం అలోచన చేయాలని అలాగే లా అండ్ అర్డర్ ఎలా ఉంటుంది.ఇంచార్జ్ కలెక్టర్ ఇంచార్జి ఎస్పీలతో పరిపాలన కోనసాగుతోంది అంటే ఇక్కడ ప్రజా ప్రతినిధులకు సిగ్గుపడాలి అని ఆరోపించారు.ఇంకా ఎంత కాలం ప్రజలను మభ్యపెట్టి పరిపాలన కొనసాగిస్తారు.వెంటనే భూపాలపల్లి జిల్లాకు కలెక్టర్ ఎస్పి ని నియమించి ప్రజల కష్టాలు తీర్చాలని డిమాండ్ చేస్తున్నాం.అలా జరగని పక్షంలో జిల్లా ప్రజా ప్రతినిధులు తమ పదవులకు రాజీనామా చేయాలనిలేకపోతే ప్రజల తో ప్రజా ప్రతినిధుల ఇండ్లను ముట్టడిచి ధర్నా రాస్తారోకోలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని యువజన కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు మాట్ల వెంకటేష్, పేసర్ విఘ్నేష్,కౌడగాని అనిల్, ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రావిరాలకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

టిపీసీసీ అధ్వర్యంలో రావిరాలలో నిర్వహిస్తున్న 2 వ దళిత దండోరా బహిరంగ సభకు వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అయూబ్ సారధ్యంలో దాదావుగా 10 వాహనాల్లో కాంగ్రెస్ నాయకులు బయలుదేరి వెళ్ళారు. ఈసంద ర్భంగా అయూబ్ మాట్లాడుతూ హుజరాబాద్ లో సీఎం కేసీఆర్ బూటకపు మాటలు అబద్ధపు వాగా ్దనాలు ప్రకటించారని అన్నారు. గడచిన ఎనిమిదేళ్ళ లో ఏనాడూ అంబెడ్కర్ కు పూలమాల వేయని కెసిఆర్ జై బీమ్ అనడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. రావిరాల బహిరంగ సభలో రేవంతన్న ప్రజ లకు నిజాలు తెలిపి చైతన్య పరచడ ్మే సభ ముఖ్య ఉద్దేశం అని గొల్లన రవి అన్నారు. హుజూరాబాద్ సభలో 15 మందికి చెక్కులు ఇచ్చి 100 మందికి ఇచ్చిన అనడం కెసిఆర్ దిగుజారుడు తనానికి నిదర్శనమని బాషుపాక సదానందం అన్నారు. తూర్పు నుండి బయలుదేరిన వాహనాలకు సినియర్ నాయకులు అబ్దుల్ ఖయ్యుం జెండా ఊపి ర్యాలీ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొదాటి అనిల్, మారేడు నర్సన్న, జన్ను అదాం, అందే సునీల్, జన్ను భాస్కర్, గిన్నారం రాజు, శేర్ల కిషోర్, లాజరస్ వేణు, బొట్ల సదన్న, జీవన్, కుసుమ సతీష్, తజమ్ముల్, దుర్గాప్రసాద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న సీనియర్ నాయకులు ఖయ్యూం.

దాతల సహకారంతో గృహ నిర్మాణం

రాయికల్ నేటిధాత్రి: రాయికల్ మండలంలోని రాజనగర్ గ్రామం లో నిరుపేద కుటు ంబానికి చెందిన వితం తువు శోభారాణి బాత్ రూమ్ పరిమాణంలో ఉన్న ఇంటిలో ఉంటూ ఇబ్బందులు పడుతున్న విషయాన్ని నేటిధాత్రి తోపాటు వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా లో కథనాలు రాగా స్పంది ంచిన గ్రామ ఎంపీటీసీ సోమి రెడ్డి సురేంద ర్ రెడ్డి దాతల సహకా రం కోరగా దాతల సహకా రంతోఅ నేక రోజు లు శ్రమించి నిరుపేద శోభారాణికి రెండు గదుల ఇల్లు నిర్మాణం చేయ గా ఆమె బుదవారం రోజున గృహ ప్రవేశం చేశారు.ఈ గృహ ప్రవేశాని కి హాజరైన దాతలు పూజా కార్యక్ర మంలో పాల్గొన్నా రు.ఈ సందర్భ ం గా శోభారాణి మాట్లా డు తూ నిలువ నీడ లేని తనకి ఇల్లు కట్టి ఇచ్చిన దాతలకు పేరుపేరునా పాదాభివ ందనాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు కడకుంట్ల జగదీశ్వర్, ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,అంజన్న,చల్లగాలి శ్రీనివాస్, బోమ్మకంటి నాగరాజ్, బతిని నాగరాజ్,చింతకుంట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లింగగిరి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

చెన్నారావుపేట-నేటిధాత్రి: మండలంలోని లింగగిరి గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షులు బూడిద పెద్ద వెంకటేశ్వర్లు, మంద చిన్న సోమయ్య ఆధ్వర్యంలో 371వ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పులి రమేష్ గౌడ్, ఈరసరపు ఎల్లన్న గౌడ్, కార్యదర్శి పులి శోభన్ బాబు, సర్వాయి పాపన్న సర్వాయి పాపన్న మోకు దెబ్బ అధ్యక్షులు మంద అఖిల్ గౌడ్, ఉపాధ్యక్షులు పులి సుమన్, కార్యదర్శి పులి రాజు, గట్టు విష్ణు, సప్పిడి సాగర్, సట్ల వీరన్న, మంద బాలరాజు, చీకటి రాజు, బూరుగు దేవేందర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

కీసర నేటిదాత్రి: యాదగార్పల్లి గ్రామంలో ని అంగన్వాడీ స్కూల్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం బాలామృతం గుడ్లు పంపిణి చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజ్ మరియు ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్ అంగన్వాడీ టీచర్ టీ. మంజుల మరియు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు

ఈ రోడ్డుని జర పట్టించుకోండి

నేరేడుచెర్ల, నేటిధాత్రి: నేరేడుచర్ల మండల పరిధిలోని కందుల వారి గూడెం గ్రామం సరిహద్దు నుంచి ఇంజంవారిగూడెం, చేవారిగూడెం గ్రామాలను కలుపుకొని కల్మాల్ చెరువు వరకు ఉన్న లింకు రోడ్డుని, ఆర్ అండ్ బి రోడ్డు కి కలపమని గత 15 సంవత్సరాలుగా పైన ఉన్న మూడు గ్రామాల ప్రజలు పలుమార్లు రాజకీయ నాయకులను, అధికారులను కోరారు. దయచేసి ఇప్పటికైనా అధికారులు మరియు రాజకీయ నాయకులు ఈ రోడ్డుని సాంక్షన్ చేసి మూడు మండలాల ప్రజలకు మేలు చేయగలరని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 371 వ జన్మదినోత్సవం

నేటిధాత్రి,అంబర్ పేట్: బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎరుకల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి బాగ్ అంబర్పేట్ డివిజన్లోని బిల్డింగ్ చౌరస్తాలో ఏడెల్లి అజయ్ కుమార్ బిజెపి అధికార ప్రతినిధి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా %ఉ% బిజెపి వెంగల్ రావు నగర్ డివిజన్ ఇంచార్జ్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర నేటి యువతరానికి తెలియజేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో పొందుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా జ్యోతిరావు పూలే, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల కంటే ముందు నాలుగు వందల సంవత్సరాల క్రితమే ఎస్సీ, ఎస్టి,బీసీ, మైనార్టీ వర్గాలను ఒక చోట చేర్చి మొగల్ సామ్రాజ్యం పైన యుద్ధం ప్రకటించి వారి పై విజయం సాధించి 9 నెలలు గోల్కొండ కోటను పరిపాలించిన మహనీయుని చరిత్ర ప్రజలకు తెలవకుండా అణచివేత ధోరణికి పాల్పడినటువంటి దురహంకారులకి తగిన బుద్ధి చెప్పాల్సినటువంటి సమయం ఆసన్నమైందని ఇప్పటికైనా సమాజంలో విచ్ఛిన్నమైనటువంటి అనగారిన వర్గాలను ఏకం చేయాలని ఆయన కోరారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 371వ జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల నేటిదాత్రి: ఇల్లంత కుంట మండల కేంద్రం లోబుర్ర సూర్య గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్టాండ్ ఆవరణలోసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. గౌడ కుల పెద్దలు హాజరై నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా సర్దా ర్ సర్వాయి పాపన్న గురించి వైస్ ఎంపీపీ సుదగొని శ్రీనాథ్ గౌడ్, సర్పంచులు గొడిషేల జితేందర్ గౌడ్,ముత్యం అమర్ గౌడ్ మాట్లా డుతూ పాపన్న గౌడ్ కేవలం ఒక గౌడ కులానికి చెందిన వ్యక్తి కాదని ఆయన అన్ని వర్గాలకు సంబంధి ంచిన వ్యక్తి అని అన్నారు. గోల్కొండ నుండి ఢిల్లీ కోట వరకు అద్భుత విజయాన్ని సాధించి చరిత్రలో ఒక గొప్ప వీరుడిగా నిలిచారని అని కీర్తిం చారు. ఆయన వీరత్వం అంద రికీ ఆదర్శం కావాలని వారు కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల దిశగా కృషి చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, బుర్ర సూర్య గౌడ్, ఉపసర్పచులు బత్తిని స్వామి, శ్యామ్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, ముంజ భాస్కర్ గౌడ్, బండారి రాజు,సాయ గౌడ్,ముంజ భాస్కర్ గౌడ్,మధు గౌడ్, పొన్నం శేఖర్, హరీష్ గౌడ్, బొడిగే తిరుపతి, రజినీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు...

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
19-08-2021 గురువారం

రావిర్యాల సభకు భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు

కాజీపేట, నేటిధాత్రి: టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రావిర్యాల లో జరుగు దళిత-గిరిజన ఆత్మ గౌరవ దండోరా మహా సభకు 63వ డివిజన్ నుంచి కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. టీపీసీసీ కార్యదర్శి సయ్యద్ రజాలి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సభకు వాహనాలలో తరలివెళ్ళడానికి సిద్ధం కాగా వాహనాలను కార్పోరేటర్ విజయశ్రీరజాలీ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న నియంతపాలనకు చరమగీతం పాడడం తధ్యమని అన్నారు. నీళ్లు-నిధులు-నియామకాలు కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో వీటి ఊసే లేకుండా పాలనను కొనసాగిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాతంగి నర్సింగ్, చోటు, దాస్, సంతు, సతీష్, షారుఖ్ పాల్గొన్నారు.

ఆదాయం వచ్చే యూనిట్లను ఎంపిక చేసుకోవాలి

: జిల్లా కలెక్టర్ రాజివ్ గాంధీ హనుమంతు

సుబెదారి,నేటిధాత్రి: దళిత బంధు లబ్ధిదారులు అధిక ఆదాయం వచ్చే యూనిట్లను ఎంపిక చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజివ్ గాంధి హనుమ ంతు లబ్ధిదారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలొ దళిత బంధు పథకం ప్రారంభ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆర్థిక సహాయం పొందిన హుజరా బాద్ నియో జ కవర్గం కమలపూర్ మండలం లోని 03 మంది లబ్ధిదా రులు, జిల్లా అధి కారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితబంధు క్రింద యూనిట్ స్థాపించుకొనుటకు కుటు ంబ సభ్యులతో చర్చించి ఆలోచిం చుకొని మంచి ఆదాయం వచ్చే యూనిట్లను ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. దళితబంధు పథకం క్రింద యూనిట్ల ఎంపికకు ఎలాంటి తొందర అవసరం లేదని, వారం రోజుల సమయం లో గ్రామస్తులచే చేర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. లబ్ధిదారులు బ్యాంకులలో జీరో అక్కౌంట్ ఉన్న కొత్తగా దళిత బంధు అక్కౌంట్ ను ఓపెన్ చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారులు యూనిట్ల ఎంపికకు జిల్లా అధికారులతో పూర్తి అవగాహన పెంపొందిస్తామని తెలిపారు. లబ్ధిదారులు ఎంచుకున్న యూనిట్ల నిర్వాహణకు పూర్తి స్థాయిలో వృత్తి నైపుణ్యత శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించుటకు తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం సమకూర్చే మంచి యూనిట్లను ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా దళిత బంధు లబ్ధిదారులు కన్నూర్ గ్రామానికి చెందిన కనకం రవీందర్, శనిగరం గ్రామానికి చెందిన నాంపల్లి రాజేందర్, కమలపూర్ కు చెందిన మట్ట శుభాష్ లను వారి కుటుంబ సభ్యులను డైయిరీ నిర్వాహణ పై అవగాహన పెంపొందించుటకు కరీంనగర్ డైయిరీ కి లబ్ధిదారులను తీసుకువెళ్లి పాడి గేదెల రకాలు డైయిరీ నిర్వాహణ, దాన, పాలు తీయడం, ఎలా మార్కెటింగ్ చేయాలనే విషయాల పై అదేవిధంగా నాటు కోళ్ళు ఫారాలను చూపించి పూర్తి అవగాహన పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. వాహనాలు ఎంపిక

చేసుకున్న వారికి వెంటనే లర్నింగ్ లైసెన్సు జారీ చేయాలని డిప్యూటీ ట్రాన్స్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడి అగ్రికల్చర్ ఉషాదయల్, జిల్లా పరిశ్రమల కెంద్రం జనరల్ మేనేజర్ ఎం. హరిప్రసాద్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ పురుషోత్తం, కార్యనిర్వాహక సంచాలకులు, జిల్లా షె.కు.ల సేవా సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ యస్. మాధవిలత, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డా. కె.వి. నారాయణ, కె. దామోదర్ రెడ్డి, సహాయ సంచాలకులు (వ్యవసాయ), కమలపూర్ ఎంపిడివో పళ్లవి, కమలపూర్ డిప్యూటీ తహసీల్దార్ శైలజ, దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

లావణ్య హాస్పిటల్‌ను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

ముఖ్య అతిథులుగా ఎంపీ.దయాకర్ ,ఎమ్మెల్యే గండ్ర, నగర మేయర్ గుండు సుధారాణి

సుబేదారి (వరంగల్ అర్బన్)నేటిధాత్రి: హన్మకొండ పట్టణం,హాయగ్రీవాచారి గ్రౌండ్ ఎదురుగా ,బాలసముద్రం లో కొత్తగా ఏర్పడిన లావణ్య హాస్పిటల్ ను ప్రభుత్వ చీఫ్ విప్ హన్మకొండ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ హన్మకొండ నగరం నడిబొడ్డున అత్యాధునిక, అధునాతన సౌకర్యాలతో, సీనియర్ డాక్టర్లైన డా.నవీన్,డా. అరుంధతి సాయి ఆధ్వర్యంలో లాభా

పేక్ష లేకుండా ప్రజలకు సేవ చేయాలని ఒక మంచి ఉద్దేశ్యం తో ఈ హాస్పిటల్ ను స్థాపించడం జరిగిందని, అప్పుడే పుట్టిన చిన్న పిల్లల ఆరోగ్య సమస్యల నుండి ప్రత్యేకంగా ఆడవారి వైద్య సమస్యలకు, స్త్రీల వైద్య నిపుణులురాలు అరుంధతి ఆధ్వర్యంలో,ప్రసూతి, లాపరోస్కోపిక్‌జి ఇన్ ఫెర్టిలిటీ మరియు జనరల్ సౌకర్యం గల లావణ్య హాస్పిటల్ నా చేతుల మీదుగా ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, గ్రేటర్ వరంగల్ నగర పాలక మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు. డా.నవీన్ అరుంధతి మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా,అన్ని వర్గాల ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించాలనే ఉద్దేశ్యంతో ఈ హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగిందని,ఈ మా లావణ్య హాస్పిటల్ ప్రారంబోత్సవ వేడుకలకు వచ్చిన ప్రభుత్వ చీఫ్ విప్ఎమ్మెల్యే వినయ్ భాస్కర్,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి,వరంగల్ మేయర్ గుండు సుధారాణి మరియు అతిరథ మహారదులందరికి మా కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని వారు అన్నారు.

కాటారం పీహెచ్‌సీ తనిఖీ

కాటారం,నేటిధాత్రి: పీహెచ్ సీ కేంద్రంలో నిర్వహిస్తున్న పిల్లలకు అందిస్తున్న పీసీవి టీకా ప్రారంభ కార్యక్రమంలో ఇమ్యునైజేషన్ తీరును బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ పిల్లలకు విధిగా టీకాలను ఇప్పించాలన్నారు. అలాగే పీహెచ్ సీలో నేషనల్ స్కీం ద్వారా అందిస్తున్న ఆరోగ్య సమాచారం, వివరాలను క్రమ పద్ధతిలో చార్టులు ప్రదర్శించాలన్నారు. కొత్తపల్లి సబ్ సెంటర్ ను డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రామారావు, ప్రమోద్, హెచ్ఈ రాజు, హెచ్ఈఓ నారాయణ దాస్, సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ డ్రైవర్ల అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కిషన్ తొలగింపు

సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి: అవినీతి ,అక్రమాలకు పాల్పడుతున్నందు వలన తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎస్. కిషన్ ను జిల్లా అధ్యక్ష పదవి నుండి తొలగించినట్లు తెలంగాణ గవర్నమెంట్ డ్రైవర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. జహంగీర్ అలీ మంగళవారం అఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఉన్న కిషన్ హన్మకొండ సుబేదారి లోని తెలంగాణ ప్రభుత్వం డ్రైవర్స్ అసోసియేషన్ ఉమ్మడి సంఘం భవనం అద్దెలకు సంబంధించి రూ "7 లక్షలు, లీజు పేరుతో అద్దెదారుల నుండి రూపాయలు 40 లక్షలు అడ్వాన్స్ గా తీసుకున్నారని పేర్కొన్నారు. తాము ఇచ్చిన నోటీసులకు స్పందించక పోవడంతో మూడు జిల్లా శాఖలతో విచారణ జరిపించి కిషన్ ను అధ్యక్ష పదవి నుంచి తొలగించామని తెలిపారు. జంటనగరాల సికింద్రాబాద్ డ్రైవర్ల సంఘానికి మా సంఘం తో ఎటువంటి

సంబంధం లేదని జహంగీర్ అలీ పేర్కొన్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

చెన్నూరు(మంచిర్యాల),నేటిధాత్రి: బహుజన రాజ్యాన్ని స్థాపించి సర్వాయి పాపన్న ఆశయాలు నెరవెర్చాలని అశోక్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సర్వాయి పాపన్న బహుజన రాజ్యం కోసం ఎంతో స్రెమించారన్నారు. వారి ఆశయాలకొసం ప్రతి ఒక్కరు పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో

పాల్గొన్నారు.

దళిత యువత విద్యార్థులంతా కేసీఆర్ వెంట

టిఆర్ఎస్వి కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్

కేయూ క్యాంపస్,నేటిధాత్రి: కాకతీయ యూనివర్సిటీ టిఆర్ఎస్వి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కేయూలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి కేయూ అధ్యక్షులు, ఇంచార్జ్ బైరపాక ప్రశాంత్, జట్టి రాజేందర్ మాట్లాడుతూ నిన్న హుజురాబాద్ సభలో సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం ప్రారంభించి దళితుల జీవితాల్లో వెలుగు నింపేలా దళిత బంధు పథకం అని, దళితుల అభ్యున్నతి కోసం అంబేద్కర్ కన్న కలల్ని సాకారం చేస్తున్న అభినవ అంబేద్కర్ కేసీఆర్ అని,10 లక్షల రూపాయలతో దళితులు పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందుతారని,కేసీఆర్ ఇచ్చిన గోటు విలేజెస్ అండ్ ఎడ్యుకేటెడ్ అవర్ మాసెస్ అనే నినాదంతో విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో త్వరలోనే ఈ కార్యక్రమాన్ని చేపడతామని,ఈ దళిత బంధు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని,అన్ని వ్యాపారాల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడం దళిత జాతి అంతా కూడా హర్షం వ్యక్తం చేస్తుందని తెలిపారు. దళిత యువత, విద్యార్థులు కేసీఆర్ కు అండగా నిలుస్తారని అన్నారు, 10 లక్షలు రక్షణ నిధి ఏర్పాటుతో దళితులు ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి ఇంఛార్జీ జెట్టి రాజేందర్ , రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీర స్వామి నాయకులు పిన్నింటి విజయ్, దగ్గుల వినోద్, అనిల్ ,డెక్క రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డ్రైవర్ల సెంట్రల్ అసోసియేషన్ నూతన జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకటేశ్వర్లు

సుబేదారి (వరంగల్ అర్బన్)నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్ల సెంట్రల్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సాంబరాజు కిషన్ ఆధ్వర్యంలో నూతన జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం. వెంకటేశ్వర్లు సమాచార పౌర సంబంధాల శాఖ డ్రైవర్ ను నియమించడం జరిగింది. నూతన ఉపాధ్యక్షులు ఎస్. కుమారస్వామి మరియు అసోసియేషన్ అధ్యక్షులు గా కంది సర్వోత్తమ్ రెడ్డిని నియమించడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అన్ని సంఘాలు టీఎన్జీవో ఎస్,టిజిఓఎస్ మరియు నాలుగవ తరగతి ఉద్యోగులు మరియు డ్రైవర్ అసోసియేషన్ ఒకే తాటి పై ఉండాలనే సంకల్పంలో భాగంగా రాష్ట్ర టి ఎన్ జి ఓ ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ మామిళ్ల రాజేందర్ మరియు జనరల్ సెక్రటరీ ప్రతాప్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. శ్రీనివాస్ మరియు యూసఫ్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల సంఘాల సంఘాలు విలీనం చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు టి ఎన్ జి ఓ ఎస్ ఆకుల రాజేందర్ మరియు

కార్యదర్శి జి సోములు నూతనంగా ఎన్నికైన డ్రైవర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి కృతజ్ఞతలు తెలియజేశారు.

పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి

కాజీపేట, నేటిధాత్రి: గోల్కొండ కోటపై జెండా ఎగరెసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను, పౌరుషాన్ని ఆదర్శంగా తీసుకోని రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గూడూరి వేంకటేశ్వర్ రావు పిలుపునిచ్చారు. కాజీపేట చౌరస్తాలో గౌడసంఘం అధ్యక్షులు బస్వ యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పావన్న 371వ జయంతి ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పావన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఛత్రపతి సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ అని అన్నా రు. సర్వాయి పాపన్న జయం తిని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మిక

సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌని సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ 300 సంవత్సరాల కంటే ముందే బహుజన రాజ్యం కోరకు గోల్కొండ కోటను అధిరోహించి గోల్కొండ సింహసనాన్ని వశపరుచుకున్నా బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. పాపన్న గౌడ్ ఒక గౌడకులానికే కాకుండా బిసి సామాజిక వర్గానికి, అన్ని కులాలకు సహకరించిన ధీరుడు అని, దోరలను పేత్తందారులను ఎదురించి పేద ప్రజలను అన్ని రకాలుగా ఆదుకున్నా సర్దార్ సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్, ఆరురి సాంబయ్య, రైతు సమన్వయ సమితి సభ్యులు సుంచు కృష్ణ, అమ్మయ్య, పల్లగాని లక్ష్మణ్, మోడెం సురేందర్, సదానందం, దామెరుప్పుల జనార్దన్, బోనగిరి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో సర్వాయి సర్దార్ పాపన్న జయంతి

సుబేదారి, నేటిధాత్రి: హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం డాక్టర్ చిర్ర రాజు అధ్యక్షతన కామ్రేడ్ సర్వాయి సర్దార్ పాపన్న 371 జయంతి జరిపారు. ముఖ్యఅ తిథిగా విచ్చేసిన ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య మనోహర్ మాట్లాడుతూ సర్వాయి సర్దార్ పాపన్న బడుగు బలహీనవర్గాల ప్రజల మీద జరుగుతున్న దాడులను సహించలేక తన స్నేహితులతో సైన్యాన్ని ఏర్పరచుకొని

ఖిలాషాపూర్ కోటను నిర్మించి రాజధానిగా చేసుకొని పరిపాలన చేసేవారిని, అతని చరిత్ర, పరిపాలన విధానం కనుమరుగవుతున్న తరుణంలో వర్సిటీల్లో ఆయన పై పరిశోధన జరగాలని కోరారు. చీర్ర రాజు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకొని బహుజనులు అందరూ ఏకమై రాజ్యాధికారం కోసం పాటుపడాలని, జనాభాలో అధికంగా ఉన్న బహుజనలందరూ ఓటు వేస్తే కచ్చితంగా బహుజన రాజ్యాధికారం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలత, అధ్యాపకులు డాక్టర్ శేషు, డాక్టర్ శ్రీధర్ కుమార్ లోడ్, డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్ నాగయ్య, డాక్టర్ రవీందర్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ కనకయ్య, డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీధర్, బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శివ,వినోద్ నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

హసన్‌పర్తి,నేటిధాత్రి: గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ పరిధిలోని మునిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బత్తుల చంద్రమౌళి కుటుంబాన్ని ఎరుకొండ శ్రీనివాస్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం చింతగట్టు లోని పారిశుద్ధ్య కార్మికురాలు రాధారపు కొమురమ్మ మరియు పాలడుగుల చంద్రకళ మృతి చెందగా

వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతగట్టు గ్రామశాఖ అధ్యక్షుడు దామెర సాగర్,మునిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు గాంధే రాజు, మహిళ నాయకురాలు దేవేంద్ర,ఎల్లమ్మ,యూత్ నాయకులు బత్తుల రాజేందర్,నద్దునురి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ మూడు రోజులు బంద్

వరంగల్,నేటిధాత్రి: వ్యవసాయ మార్కెట్ వరుసగా మూడు రోజులు సెలవు లు ఉన్నందున క్రయ విక్రయాలు జరగవని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి బి వి రాహుల్ ఒక ప్రకటనలో తెలిఎలారు. శుక్రవారం 20వ తేదీ మొహరం పండుగ, 21 శనివారం యార్డ్ బందు, 22 ఆదివారం వారాంతపు సెలవు వల్ల మూడు రోజులు వరుసగా మార్కెట్ బంధువు ఉంటుందని ఈ విషయాన్ని వ్యాపారులు రైతులు గుమస్తాలు తాడువాయి కార్మిక సోదరులు గమనించాలని సోమవారం 23వ తేదీ మార్కెట్ యధావిధిగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

మ్యాక్స్ లైట్స్ ప్రారంభించిన 66వ డివిజన్ కార్పొరెటర్

హసన్ పర్తి,నేటిధాత్రి: 66వ డివిజన్ చిన్నంగి చెరువు కట్టపై, యాదవ నగర్ లోని యాదవ సంఘం ఏరియాల లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వారిచే 66వడివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్ ఐ మ్యాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర నాయకుడు మారపల్లి రామచంద్రా రెడ్డి ,డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్,ఉపాధ్యక్షుడు బండారి శేఖర్,వేల్పుల చిన్న రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యుడు తాళ్ల సంపత్,బిజెవైయం జిల్లా

ప్రదాన కార్యదర్శి తాళ్ల శ్యామ్ సుందర్,జిల్లా అదికార ప్రతినిది కందుకూరి సాయ్ చందు,ఓబిసి మోర్చ డివిజన్ అధ్యక్షుడు కందకట్ల కుమార స్వామి,డివిజన్ కార్యదర్శులు ఇమ్మడి కరుణాకర్,దాట్ల సునిల్,వర్ల పెల్లి రాజుకుమార్,సీనియర్ నాయకులు తాళ్ల రమేశ్,గంట సత్యం,నాయకులు వేల్పుల మహేందర్,కందుకూరి శ్రీకాంత్,పోలెపాక నిశాంత్,పార్థ సతీష్,జెసీబి కుమార్,మారం రణదీర్,వేల్పుల కుమారస్వామి,కొమ్ము అంజి,మారం రాజేశ్,పెద్దమ్మ నరేష్,స్థానికులు శీలం వెంకన్న, శీలం గట్టయ్య, పెద్దమ్మ తిరుపతి,శీలం కుమార్,కాల్వ కట్టమల్లు,అట్ల కర్ణాకర్,నలిగేటి సాంభయ్య,పోలం రవి,దాడి బిక్షపతి,మారం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు వెంటనే ఓపెన్ చేయాలి

ప్రభుత్వ పాఠశాలలు వెంటనే ఓపెన్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో మహా ముత్తారం ప్రభుత్వ పాఠశాలలను వెంటనే ఓపెన్ చేయాలని విద్యా ర్థులకు భౌతికంగా పాఠశా లలో పాఠాలు నేర్పించా లని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యం లో యమన్ పల్లి లో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యద ర్శి దామెర కిరణ్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్ట డం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం వైన్ షాపులు మరియు పబ్బులు మరియు సినిమా హా లు ఓపెన్ చేయడం జరిగింది కానీ పాఠశాలలు నుమాత్రం నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేయడం వల్ల 7000 టీచర్ పోస్టులు గల్లంతు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో ఆత్కూరిశ్రీకాంత్ పొలం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

ఈనెల 20న చలో ప్రగతి భవన్ (దొర గడి) ముట్టడి

రేగొండ నేటిధాత్రి: డివైఎఫ్ఐ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఈనెల 20న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నిరుద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని తలపెట్టిన ప్రగతి భవన్ ముట్టడి లో లో విద్యార్థులు నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనిజ య ప్రదం చేయాలని డివైఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి పసుల.వినయ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా ఆయన రేగొండ మండలం లో మాట్లాడు తూ తెలంగాణ వస్తే నీళ్లు నిధులు నియామకాలు వస్తాయని చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్ ఇప్పుడు ఆ హామీలను తుంగలో తొక్కా రని ఆవేదన వ్యక్తం చేశారు వి ద్యా రంగం పై స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా విద్యను గాలికొదిలేసి విద్యా వ్యవస్థ పై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని వారు మండిపడ్డారు తక్షణమే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని కరుణ నియమ నిబంధనలు పాటిస్తూ విద్యాసంస్థలు పున ప్రారంభించాలని డిమాండ్ చేశారు ఈ నెల 20న జరిగే ప్రగతి భవన్ ముట్టడి లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు

పీఆర్సీ సిఫార్సుల లోపాలను సవరించాలి

నేటిధాత్రి కమలాపూర్: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు పైతరి అశోక్ ఆధ్వర్యం లో భోజన విరామంలో ఉపాధ్యా యుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 28 ప్రధానమైన డిమాండ్ లతో మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంత రం మండల తాసిల్దార్ జాహెద్ పాషాకు మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రఘుపతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ పాఠశాలల విలీనానికి సంబంధించిన జీవో 25 అశాస్త్రీయం, పాఠశాల నిర్వీర్యానికి అనుకూలంగా ఉందని దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశా రు. మే 16,2018 న ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. పీఆర్సీ సిఫార్సుల లోపాలను సవరించి ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయుల సాధారణ బదిలీలు పదోన్నతులు చేపట్టాలన్నారు. సిపిఎస్ రద్దు చేయకుండా ఫ్యామిలీ పెన్షన్ వర్తింప చేయాలన్నారు. ఉపాధ్యాయుల వేతనాలు,సీఆర్పీలు, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుబ్బారావు, జయ ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు హరి శంకర్, జిల్లా కార్యదర్శి తిరుపతి రెడ్డి, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు,మధుకర్ రెడ్డి,రాజేంద్ర,ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు బిక్షపతి, భాస్కర్, సుభాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లాను ఎగుమతి జిల్లాగా మార్చాలి

మహబూబాబాద్,నేటిధాత్రి: బుధవారం జిల్లాకలెక్టర్అభిలాషఅభినవ్ టిఎస్ఐపాస్ ద్వారహౌపరిశ్రమలహౌ ఏర్పా టుకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులతో హౌకలెక్టరేట్‌హౌలోని హౌ ప్రజ్ఞహౌ సమావే శమంది రంలోసమీక్షించారు. హౌఈసం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ,మహబూబాబాద్ జిల్లాలో ఎక్కువహౌ యూనీట్లుహౌ నెలకొల్పుటకు దోహదపడి, మన జిల్లా అవసరాలతో పాటు, ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసే విధంగా జిల్లాగా మార్చాలని సూచించారు.హౌహౌ దరఖాస్తు చేసుకున్న వెంటనే పరిశీలించిహౌఅభ్యర్థికిహౌయునిట్ స్థాపన కొరకు అనుమతులు జారీ చేయాలని, జాప్యం చేయరాదని సూచించారు.హౌ గ్రానైట్, చిల్లీ ప్రాసెసింగ్ యూనిట్, ఇతర యూనిట్ల స్థాపనలో ఏమైనహౌసమస్య వచ్చిన పక్షంలో తన దృష్టికి తీసుకొని రావలనిహౌసూచించారు.టిఎస్-ఐపాస్ ద్వారా యూనిట్ల స్థాపన కొరకు 69 ధరఖాస్తులుహౌరాగా, 47హౌ హౌదరఖాస్తులనుహౌ ఆమోదించడం జరిగిందని, 4 ధరఖాస్తులను తిరస్కరించగా, మిగతావిహౌవివిద దశలో ఉన్నాయని సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు.హౌ ఈ సమీక్షాహౌ సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, టి.ఎస్.ఎన్.పిడి.సి.ఎల్., పరిశ్రమలు, టౌన్ కంట్రీ ప్లానింగ్, గ్రౌండ్ వాటర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హనుమంతరావు శాసనసభ్యత్వం రద్దు చేయాలి

కూకట్పల్లి నేటి ధాత్రి: స్వాతంత్ర్య దినోత్సవం నాడు మల్కాజ్గిరి బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ మీద స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దాడిని ఖండిస్తూ హౌఅనంతరం హనుమంతరావు అనుచరులు హౌబీజేపీ ఎస్సి మోర్చా హౌమహిళాల పై దాడి చేయడం తో కూకట్పల్లి రాందేవ్ రావు ఆసుపత్రిలో హౌగాయాలతో చికిత్స పొందుతున్న మహిళలను "జాతీయ ఎస్సి కమిషన్ వైస్ చైర్మన్ అరుణ్ హాల్దర్'' పరామర్శించి జరిగిన ఘటనలు గురించి తెలుసుకున్నారు.గాయపడిన రమ్య ,అరుణ, రజితతో మాట్లాడి వారికీ అందు తున్న వైద్యం గురించి తెలుసు కున్నారు . అనంతరం అయన మాట్లాడు తూ శాసన సభ్యుడు అయి ఉండి అనాగరికంగా వీది రౌడిగా అసహ్యం గా వ్యవ హరించడం సిగ్గుచేటు అని విమర్శించారు. వెంటనే హనుమంతరావు శాసనస భ్యత్వం రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు మాట్లాడుతూ హనుమంతరావు రౌడి షీటర్ అని తెలిసికూడా కేసీఆర్ ఎమ్మెల్యే సీటు ఇవ్వటంలో కేసీఆర్ కి తెలంగాణా అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుంది అని అన్నారు. బిజెపి కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.కార్యక్ర మంలో రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి బంగారు హౌశృతి, జాతీయ నాయకులూ హౌయేసు కుమార్ ,రాష్ట్ర ఎస్సి మోర్చా అధ్యక్షులు బాషా, జిల్లా అధ్యక్షులు హౌ రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తమిళిసై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

మిర్యాలగూడ, నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ మాతృమూర్తి కృష్ణ కుమారి(77) మృతి పట్ల మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కృష్ణకుమారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్టు పేర్కొన్నారు. గవర్నర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కాగా, గవర్నర్ తల్లి కృష్ణకుమారి గత కొద్ది రోజుల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. హైదరాబాద్ లో సోమాజిగూడలోని యశోధ ఆస్పత్రిలో ఆదివారం నుంచి చికిత్స పొందుతున్న ఆమె బుధవారం ఉదయం గా.3-30నిమిషాలకు తుది శ్వాసవిడిచినట్టు గవర్నర్ కార్యాలయం పేర్కొంది. ఆమె భౌతిక కాయాన్ని బుధవారం మధ్యాహ్నం వరకు సందర్శకుల సందర్శనార్థం రాజ్ భవన్ లో ఉంచారు. గురువారం చెన్నైలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కృష్ణకుమారి మృతి పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గవర్నర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 371వ జయంతోత్సవం

కూకట్పల్లి,నేటి ధాత్రి: ఈరోజు కూకట్పల్లి గ్రామ గౌడ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 371వ జయంతోత్సవ సందర్భంగా కూకట్పల్లి,తూర్పు కమాన్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన టిఆర్ఎస్ కూకట్ పల్లి నియోజకవర్గ అధ్యక్షులు బొట్టు విష్ణు, దయార్గూడ డాక్టర్ " బి ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కళ్లెం శంకర్ సభ్యులు జక్కుల యాదగిరి, బచ్చలి శ్రీనివాస్, సింగూరి సంజీవ రావు, బచ్చలి వినోద్ రావు,అనంత నాగరాజు, మాదరి పవన్ కుమార్, దుబ్బల మురహరి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ రైతు తాసిల్దార్ కు వినతిపత్రం

కేసముద్రంనేటిధాత్రి: తనకు సంభంధించిన భూమిని అదే గ్రామానికి చెందిన వేరొక వ్యక్తి అన్యాక్రాంతం చేసుకోవాలని చుస్థు న్నాడని వికలాంగ రైతు ఆవేదన వ్యక్తంచేశారు. సదరు వికలాంగ రైతు తెలిపిన వివరాల ప్రకారం కేసము ద్రం మండలం ఇనుగుర్తి గ్రామానికి చెందిన ఇసంపల్లి చంద్రయ్య అయినా నాకు మూడు ఎకరాల భూమి ఉన్నదని, నాఆరో గ్యం సరిగా లేనందున నడవలేని నా పరిస్తితిని చూసి అదే గ్రామానికి చేందిన వేరొక వ్యక్తి ఇదే అధునుగా భావించి నా భూమిని అన్యాక్రాం తంచేశార న్నారు.యిట్టి విషయాన్ని ఎన్నిసార్లు రెవెన్యూ అధికారులకు థెలియజెసినా సమస్యను పరిష్కరిస్థామని చెప్పి కాలయాపన చెస్థున్నారన్నారు.వికలాంగుడయిన నన్ను భార్య,ముగ్గురు పిల్లలకు జీవనాధారం అయినా నాభుమి నాకు ఇప్పించాలని వాపోయారు.ఈ సందర్భంగా తహశీల్దార్ కోమలకు వికలాంగ రైతు వినతిపత్రం అందజేశారు.

కేసముద్రం-మహబూబాబాద్ ఆర్&బి రోడ్లను మరామత్తులుచేయాలి

కేసముద్రం,నేటిధాత్రి: మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని తొర్రూరు నుండి మహబూబాబాద్, కేసముద్రం నుండి మహబూబాబాద్ ఆర్%డ%బి రోడ్లు పూర్తిగా పాడయ్యాయని, ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని మానుకోట యంపి మాలోత్.కవిత ఈఎన్ సి గణపతిరెడ్డికి తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గ పర్యటనలో ఉన్న యంపి కవిత పోన్ చేసి పరిస్థితి వివరించారు. మరమత్తులపైన దృష్టి నిలపాలని, ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రజల ఇబ్బందులు తొలిగించాలని కోరారు. ఈ సందర్భంగా అధికారి సమస్యను పరిశీలన జరుపుతామని, తప్పకుండా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

సింహ వాహన కలిశ ప్రతిశ్టాపన

కేసముద్రం నేటిధాత్రి: కేసముద్రం మండల తౌర్య తండాలో దుర్గ మాత ఆలయంలో సింహవాహన కలశ ప్రతిష్టాపన కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతొ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెరాస జిల్లానాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

దళిత గిరిజన దండోర

చేవెళ్ల నియోజకవర్గం రావిర్యాల లో జిల్లా ఎస్సి విభాగం అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ దళిత గిరిజన ఆత్మ గౌరవ దండోరా సభతో కాంగ్రేస్ శ్రేణుల్లో మరియు సామాన్య ప్రజల్లో ధైర్యం నిండింది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ అన్న ఆధ్వర్యంలో సభలో ఉన్న పెద్దలు రాష్ట్ర ప్రజలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనుకున్న జనాభా కంటే స్వచ్ఛంద0గ సామాన్య ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా కాంగ్రెస్ శ్రేణులు ప్రజల పక్షాన పోరాడాలని నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సాంబయ్య, నాయకులు అరికిల్ల సుమన్ , రమేష్ ,మహేష్, సుందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిఎసి వాక్సిన్ ప్రారంభం

ఖానాపురం నేటిధాత్రి: ఖానాపురం మండలంలో బుధవారం రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎంపీపీప్రకాష్ రావుతో పాటు డాక్టర్ అరుణ్ కుమార్, ఉప కేంద్రంలో పిసీవీ వాక్సిన్‌లాంచనంగా ప్రారంభించరు ,అనంతరం వారు మాట్లాడుతు ఆరువారా పిల్లలకు వేసి ప్రారంభించారు.రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం రోజు పిసీవీ వాక్సిన్ ప్రారంభించారు అని పిల్లలలో న్యూమోనియా వ్యాధి రాకుండా ఈ వ్యాక్సిన్ వేస్తారు మొత్తం మూడు డోసులుగా ఇస్తారు.6 వారాలకు,14 వారాలకు మరియు 9 నెలలకు మూడు డోసులుగా ఇస్తారు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ ప్రకాష్ రావు ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ కుమార్, సూపర్వైజర్ రామలింగయ్య, ఏఏన్ ఎం సునీత ఏఏన్ఎం,రమాదేవి, మరియు ఆశా వర్కర్స్ ,సునీత, విజయ, పద్మ, మరియు అన్ని సబ్ సెంటర్లలో ఈ వ్యాక్సిన్ వేస్తారు అని తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీటీసీ



నేటిధాత్రి మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలం లోని పర్లపల్లి గ్రామ వాస్తవ్యులు అన్నం రామ అశోక్ రెడ్డి కుమారుడు రత్నాకర్ రెడ్డి సౌమ్య వివాహ నాగంపేట ఫంక్షన్ హాల్ భూపాలపల్లి లోని ఎ యస్ ఆర్ గార్డెన్ లో నాగారం సర్పంచ్ రాజిరెడ్డి కూతురు వివాహ వేడుకలలో టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామ వాస్తవ్యులు పరిమళ రమ రవి పుత్రిక మౌనిక రవికుమార్ వివాహ మహోత్సవం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు మొగుళ్లపల్లి మండలం లోని పర్లపల్లి గ్రామ వాస్తవ్యులు అన్నం రామ అశోక్ రెడ్డి కుమారుడు రత్నాకర్ రెడ్డి సౌమ్య వివాహ నాగంపేట ఫంక్షన్ హాల్ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేసిన మొగుళ్లపల్లి జడ్పిటిసి జోరిక సదయ్య ఈ కార్యక్రమంలో కట్ట విజేందర్ రెడ్డి గోలి కృష్ణారెడ్డి అక్కినపల్లి చిరంజీవి పత్తి చంద్రా రెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

కాకతీయ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నిక

వరంగల్ రూరల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో కాకతీయ ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా వట్టిపల్లి యుగేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు వట్టి పెల్లి యుగంధర్ ఉపాధ్యక్షులు భద్రు కార్యదర్శిగా వెల్ది రఘు గౌరవ అధ్యక్షులు ఆంబోతు నరసింహ సభ్యులు దేవా గడ్డం సుమన్ బోనాల యాకయ్య జంగిలి శివకోటి జంగిలి రవి జున్ను రాజు కర్ణ కంటి బాబు వెల్ది సదానందం బిక్షపతి రాజు వర్ణాల రాజు బాబు కళ్లెపు రాజశేఖర్ గౌడ్ వీరి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక శక్తి

వరంగల్,నేటిధాత్రి: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక శక్తి అని ఆ శక్తి ని మనమందరం అలవర్చుకోవాలని ఆయన సూచించిన మార్గాన్ని బలపరచాలని వరంగల్ నగర మేయ ర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం హంటర్ రోడ్ లోని గోపా భవనంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 371 వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మేయర్ మాటాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ సూచించిన సన్మార్గంలో గౌడ సోదరులందరూ ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని అని కుటుంబ వ్యవస్థగా ఆయన ఆశయాన్ని బలపరచాలని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. ప్రతి ఒక్కరు సంఘటితంగా బలపడాలని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ జనగామ శ్రీనివాస్ గౌడ్, కూడా డైరెక్టర్ చిర్ర రాజు, గౌడ్ మాజీ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, 41 వ డివిజన్ కార్పొరేటర్ గోశాల పద్మ గౌడ్, నాగపురి రాజమౌళి గౌడ్, తీగల రమేష్ గౌడ్, వల్లాల రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు

60వ ఓపెన్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్

60వ ఓపెన్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్. సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి: హన్మకొండ, జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో60వ ఓపెన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 15 సెప్టెంబర్ 2021 నుండి 19 సెప్టెంబర్ 2021 వరకు నిర్వహించబడును .దీనిలో 700 మంది పాల్గొనుటకు వంద మంది ఇంటర్నేషనల్ రేవ్యూటెడ్ అథ్లెటిక్స్ వివిధ రాష్ట్రాల నుండి మరియు సంస్థలు రైల్వేస్ ,పోర్ట్ ట్రస్ట్ ,పోస్టల్ వారు పాల్గొంటారు. 150 మంది టెక్నికల్ అధికారులు పాల్గొంటారు. ఈ ఛాంపియన్ షిప్ ను నిర్వహించుటకు శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ,కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి ,గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, వరంగల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వరద రాజేశ్వర రావు, రాష్ట్ర సెక్రటరీ సారంగపాణి ,అథ్లెటిక్ కోచ్ శ్రీమన్నారాయణ మరియు ఇతర కోచ్ లు సమావేశంలో పాల్గొన్నారు . జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింథెటిక్ ట్రాక్ కొరకు కలరింగ్ ,చుట్టూ గడ్డి, లైటింగ్ ట్రాక్ చుట్టూ బాస్కెట్ బాల్ కోర్ట్ దగ్గరలో టాయిలెట్స్, గ్యాలరీ ,డయాస్ దగ్గర లైట్స్ తో ఫ్లోరింగ్ అవసరమని తెలిపారు

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

నాగారం నేటిదాత్రి: నాగారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 371వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు గౌడ సంఘం సొసైటీ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రప టానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భ ంగా వారు మాట్లాడు తూ నైజాం నవాబుల జమీందా రుల ఆధిపత్య శక్తుల పై తిరుగుబా టు చేసి భువనగిరి కోటను 30 సంవత్సరాలు పాలించి నాలుగువ ందల ఏళ్ళ క్రితమే కుల వృత్తి దారులు అందరికీ శిస్తులు పన్నులు మాఫీచేయిం 14కోటలుకట్టించి సామాజిక న్యాయం కోసం అగ్ర కులాల పై పోరాటం చేసిన బానిస త్వం ను సహించని బహుజనుల ఆశాజ్యోతి గా తెలంగాణ శివాజీగా పేరొందిన ధైర్య శైలి సర్వాయి పాపన్న అని అన్నారు. అలాగే అతి త్వరలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు కుల పెద్దల సమక్షంలో తీర్మానం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గూడూరు మహేష్ గౌడ్, గూడూరు కృష్ణ గౌడ్, బి జి శ్రీనివాస్ గౌడ్, గూడూరు అంజనేయులు గౌడ్, సురభి శ్రీనివాస్ గౌడ్, లక్క కిషోర్ గౌడ్, చిన్నం రాజ్, సతీష్ గౌడ్, దూసరి రవీందర్ గౌడ్, రామ గోని రాకేష్ గౌడ్, భాను ప్రకాష్, భూ చందర్ గౌడ్, భక్తిని నర్సింగ్ గౌడ్, సంతోష్ గౌడ్, గూడూరు చక్రపాణి గౌడ్, గుండాల మధు గౌడ్, సురేందర్ గౌడ్, తదితరులు గౌడ కులస్తులు పాల్గొన్నారు

దళిత బందు దేశానికే ఆదర్శం

కొత్తగూడ, నేటి ధాత్రి: తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రికెసిఆర్ ఓక సదుద్దేశంతో దళితుల ఆర్థికంగా ఎదిగేందుకు దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ పథకం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని, దళిత బందు పథకా న్ని ప్రతిపక్ష పార్టీలు అయినా బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీ లు హేళన చేస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాలు అధికా రంలో ఉన్నప్పుడు ఇలాంటి పథకాలు గుర్తుకు రాలేదా అని, ఇప్పుడు ఈ పథకాన్ని హుజురా బాద్ లో ప్రవేశపెడితే ఉప ఎన్నిక ల కోసం ప్రవేశపెట్టారని మాట్లా డుతు న్నారని, ఉద్యమాలజిల్లా కరీంనగర్ జిల్లాలో మొదటిసారిగా ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తారని ఎవరు సందేహ పడవలసిన అవసరం లేదనిటిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమ్మనబోయిన వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ నాయక్ , ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు పశువుల గట్టయ్య, సాది రెడ్డి పల్లి ఎం పి టి సి ననుబోతుల స్వప్న లింగన్న యాదవ్, కోనాపురం ఉప సర్పంచ్ తక్కలపల్లి దేవేందర్ రావు, సర్దార్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

వేలేరు: నేటిధాత్రి: మహిళలే ఆర్థికాభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యమని రాష్ట్ర రైతుబంధు అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం వేలేరు మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు,స్తీనిధి,బ్యాంకు లింకేజిల ద్వారా రూ. 7 కోట్ల 6 లక్షల 84 వేల రూపాయల వడ్డీ చెక్కులను మహిళ సంఘాలకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండల ంలోని ప్రతి గ్రామం లో మహిళ సంఘాల సభ్యులకు రూ. 10లక్షల తో మహిళ భవనం నిర్మాణనికి సహకరిస్తానని అన్నారు. మండల కేంద్రం వేలేరులో రూ. 25లక్షల తో నూతన మహిళ భవనం నిర్మించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ప్రభుత్వ లక్ష్యం అని మహిళలు కూడా అన్ని రంగాల్లో ముందుకు రావాలని మహిళలకు 33% రిజర్వేషన్ ను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సమాజంలో పేదవారిని, అణగారిన వర్గాల అభివృద్ధికే రూ. 10లక్షలతో దళిత బంధు పథకాన్నీ ప్రభుత్వం ప్రవేశపెట్టినందని పేర్కొన్నారు. 57 సంవత్సరాలు దాటిన వారందరూ వృద్ధాప్య పింఛన్ కొరకు మీసేవ, ఈసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పిటిసి చాడ సరితా రెడ్డి, వైఎస్ ఎంపిపి అంగోతు సంపత్, కూడా అడ్వైసరి కమిటీ డైరెక్టర్ బిల్లా యాదగిరి,సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కీర్తి వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ శ్రీనివాస్ కుమార్, తహశీల్దార్ సమ్మయ్య, జిల్లా,మండల సమాఖ్య అధ్యక్షురాలు బైరి రాణి,ఉపాధ్యక్షురాలు పేసరు అరుణ,వివిధ గ్రామాల సర్పంచ్లు,ఎంపీటీసీ లు పాల్గొన్నారు

ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

నల్లబెల్లి-నేటిదాత్రి: మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను బుధవారం వ్యవసాయ అధికారి పరమేశ్వర్ తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఎరువుల దుకాణం యజమాని ప్రభుత్వం నిర్ణయించిన నిర్దిష్ట ధరలకే ఎరువులను రైతులకు విక్రయించాలని తీసుకున్న వస్తువులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని ప్రతి రైతు ఎరువుల విక్రయాల కోసం ఆధార్ కార్డు ఈ పాస్ లో నమోదు చేసిన తర్వాతనే రైతుకు ఎరువు బస్తాలు అందజే యాలని అదేవిధంగా ప్రతి దుకాణం ముందు స్టాక్ బోర్డు లో రోజువారి ఎరువుల నిల్వలను నమోదు చేయాలని లేనియెడల సంబంధిత దుకాణ లైసెన్సులు రద్దు చేసి వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న 371 వ జయంతి వేడుకలు

చెన్నారావుపేట-నేటిధాత్రి: వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 371వ జయంతిని గౌడ సంఘం అధ్యక్షులు గంధం భాస్కర్ గౌడ్ ల ఆధ్వర్యంలో యువజన సంఘం అధ్యక్షులు పులి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ),బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ హాజరై పూలమాల వేసి కొబ్బరికాయలు కొట్టిన అనంతరం డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గత నాలుగు వందల సంవ త్సరాల క్రితమే బహుజనుల హక్కుల కోసం బహుజన కులాలను సంఘటితం చేసి అగ్ర వర్ణ కులాల పెత్తందా రులు పై తెలంగాణ సాయుధ పోరాటం చేసిన పోరాట యోధుడు వీరశీలి సర్దార్ సర్వాయి పాపన్న ఇఅని ఆయన కొనియాడారు. పాపన్న ఆశయాలను గుర్తు చేసుకు ంటూ బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఒక్క తాటిపైకి వచ్చి ఐక్యతను చాటుకోవాలని గుర్తు చేశారు. అదేవిధంగా హుజురాబాద్ తలపెట్టిన దళిత బంధు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా గౌడ కులస్థులతో పాటు బహుజనులైన ప్రతి ఒక్కరికీ వర్తింప చేయాలని, అదే విధంగా రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో గౌడ కులస్థులకు 5 ఎకరాల భూమిని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లో సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం వరంగల్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు తండ రాజు గౌడ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు చీకటి రాజేష్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి గంధం బాలరాజు గౌడ్ , ఝల్లి గ్రామ యువజన విభాగం సభ్యులు మెరుగు రత్నప్రసాద్ గౌడ్,తండ తరుణ్ గౌడ్ ,చీకటి నందు గౌడ్, బిఎస్పి పార్టీ పార్లమెంటరీ జిల్లా కో ఆర్డినేటర్ గొడిశాల అశోక్ గౌడ్, సంఘం ఉపాధ్యక్షులు అధ్యక్షులు వర్దెల్లి రామకృష్ణ గౌడ్ ,సభ్యులు అంబాల శ్రీనివాస్ గౌడ్, మెరుగు రాములు గౌడ్, మెరుగు వెంకన్న గౌడ్, కొంకాల గౌతమ్ గౌడ్, మెరుగు బాబు గౌడ్, అంబాల క్రాంతి గౌడ్, చీకటి ముత్తయ్య గౌడ్, తండ రమేష్ గౌడ్ ,వర్దెల్లి క్రాంతి గౌడ్, కొంకాల వెంకన్న గౌడ్ అంబాల ఉప్పలయ్య గౌడ్ లతో పాటు గౌడ కులస్థులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు

చిట్యాల,నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 371వ జయంతి ఉత్సవాలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ఒక రాజ్యానికి రాజే రాజ్యాధికారం చేస్తున్న ఆ రోజుల్లో ఒక సామాన్య గౌడన్న సర్వాయి పాపన్న గౌడ్ బహుజనులను ఐక్యం చేయడం అంటే చాలా గొప్ప విషయం అని, బడుగు బలహీన వర్గాల ఐక్యత కోసం పోరాడిన మహా యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి గౌడ సోదరుడు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఏరుకొండ తిరుపతి గౌడ్, సహదేవ్ గౌడ్, బండి రవీందర్ గౌడ్, మూల రమేష్ గౌడ్, ఏరుకొండ రాజేందర్ గౌడ్, తడుక సుధాకర్ గౌడ్, బాలగోని రమేష్ గౌడ్, మూల తిరుపతి గౌడ్, బండి రాజమౌళి గౌడ్,గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాటూరి రవీందర్ గౌడ్, ముఖ్య అతిథులు దావు వీరారెడ్డి, కర్రె అశోక్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ కనుకుల ప్రభాకర్, ఎం.డి రబ్బాని, జై భీమ్ నరేష్, దూడపాక సరోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

నేటిధాత్రి కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని గౌడ సంఘము ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాటారం ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, మరియు కాటారం గౌడ నాయకులు బుర్ర లక్ష్మన్ గౌడ్ , వేముల శ్రీశైలం గౌడ్, గౌని సుధాకర్ గౌడ్, తాటి బాపు గౌడ్ మారగౌని సత్యం గౌడ్, మరియు,బహుజన సమాజ్ పార్టీ నాయకులు పొట్ల సదన్, రమిల్ల రాకేష్ మరియు బహుజన సమాజ్ పార్టి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనుల ను ఐక్యం చేసి బహుజనుల హక్కులకోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్దార్ పాపన్న అని కొనియాడారు.

పెంచిన గ్యాస్ రేట్లు వెంటనే తగ్గించాలి

మిర్యాలగూడ, నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేన రెడ్డి పిలుపు మేరకు ఈ రోజు పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని మిర్యాలగూడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ రాజీవ్ చౌక్ వద్ద కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్ మాట్లాడుతూ ప్రతి రోజు కేంద్ర ప్రభుత్వం నిత్యవనర ధరలు పెంచుకుంటూ పోతుంటే సామాన్య ప్రజలు జీవనం ఎలా కొనసాగిస్తారని, పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచుతు కార్పొరేట్ సంస్థలతో కలిసి పేద ప్రజల రక్తం తాగుతున్నారని,కరోనా కష్ట కాలంలో ప్రజలు జీవనం కొనసాగించడానికే కష్టతరంగా ఉంటే ఇలా రేట్లు పెంచుకుంటూ పోతే ఎలా అని,ప్రస్తుతం ఈ రోజు గ్యాస్ రేట్లు పెంచి పేద ప్రజలపై మూలిగే నక్కపై తాటి పండు పడ్డ విధంగా ఉందని, కేంద్ర, రాష్ట్ర,ప్రభుత్వంలు దున్నపోతు పోకడ పోతున్నాయని, ఇంకనైనా పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని లేని యెడల, దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనను చెప్పడ్తామని హెచ్చరించారు. అలాగే కార్యక్రమం అనంతరం రివ్యూ మీటింగ్ లో మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో మోడీని గద్దె దింపి, రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రికి ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒక సైనికుల వలే పని చేయాలనీ ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిద్దు, ప్రధానకార్యదర్శి పాషా, మాతంగి సంజయ్, మున్నా, యూత్ కాంగ్రెస్ నాయకులు కోదాటి అనిల్, పర్వేజ్ ఖాన్,జాస్తీ అమర్, సతీష్ నాయుడు, వెంకట్, నసీర్ (సూర్యాపేట), విష్ణు, నామ బబ్లు, వల్లపూదాసు నాగరాజు, సురేష్,రాహేల్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దొంతి జన్మదిన వేడుకలు

నల్లబెల్లి-నేటి ధాత్రి: మండల కేంద్రంలోని మండల పార్టీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివా రెడ్డి ,మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు చిలుపురి జ్యోతి మండల ఉపాధ్యక్షులు పేంతల కొమర రెడ్డి,ఎంపిటిసి మాలోత్ అంజలి మోహన్ ,మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి ఇస్తారు శేఖర్, నాయకులు బత్తిని మల్లయ్య, మాజీ సర్పంచ్ ఎరుకల రవీందర్,కుసుంభ రఘుపతి,అజ్మీర శోభన్ ,కుస బాబు,ఇమ్మడి కుమారస్వామి,విద్యా కమిటీ చైర్మన్ కోడూరు రాయసాబ్, కొండి సదానందం ,సుధాకర్ పడాల అశ్వద్ధామ ,చిలుపూరి రాజేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాత చాలన తప్పనిసరిగా చెల్లించాలి

చెన్నారావుపేట-నేటిధాత్రి: వహనదారులు పాత చాలన తప్పనిసరిగా చెల్లించాలని ట్రైనింగ్ ఎస్ ఐ ప్రేమనంద్ అన్నారు మండల కేంద్రంలోని చెన్నారావుపేట - నెక్కొండ ప్రదాన రహదారిపై వాహనాల తనిఖీ ఎస్ ఐ చెపట్టారు ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రేమనంద్ మాట్లాడుతూ వహనదారులు తప్పని సరిగా పాత చాలన్స్ కట్టుకోవాలి అన్నారు అలాగే వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి యువత మద్యం సేవించి వాహనాలు నడుపరాదు మియొక్క విలువైన ప్రణాలను కాపాడుకోవాలని అన్నారు ప్రతి వాహనదారులు తమ యొక్క హనానాల ధ్రువ పత్రలు ఆర్ సి బుక్ డ్రైవింగ్ లైసెన్స్ పొలిసే న్స్ కల్గి ఉండాలని అన్నారు ఈ తనిఖీలో పోలీసు సిబ్బంది దొమ్మటి తిరుపతి రమేష్ జంపయ్య రమేష్ ఉన్నారు

ముగిసిన యోగా శిక్షణ శిబిరం

ధర్మపురి క్షేత్రంలో గత పదకొండు రోజులుగా వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో యోగా గురూజీ శివానంద ఆచార్య నేతృత్వంలో నిర్వహి ంచిన యోగా శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. చివరి రోజు యోగా గురూ జీ శివానంద ఆచార్య ఉదయం వేళలో ప్రాణాయామం, మెడిటేషన్ చేయించడంతో పాటు మానిసిక , శారీరక ఆరోగ్య నియమాల గురించి సంపూర్ణంగా వివరించారు. ప్రతి రోజు యోగా చేయాలని అలాగే ఆహార అలవాట్లు సక్రమంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించా రు. మరో నాలుగు రోజుల్లో రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం ఉంటుందని , ప్రస్తుతం హాజరైన వారితో పాటు మొదటి బ్యాచ్ కు రాలేని వారు రెం డవ బ్యాచ్ కు హాజరై ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవానికి సూచిం చారు. అనంతరం యోగ అభ్యాసకులు గురూజీని ఘనంగా సన్మా నించా రు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఇందారాపు రామన్న, వాసవి సేవాదళ్ అధ్యక్షుడు ముత్యపు రమేష్, బాధ్యులు రంగ హరినాథ్, పైడి మారుతి, చెట్ల రమేష్, పెద్ది శివ కుమార్ , చౌడారపూ సతీష్ ,చాడ శ్రీనివాస్, రేణిగుంట ప్రసాద్, మరియు మహిళలు యోగా మిత్రులు తదితరులు పాల్గొన్నారు

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండలంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 371వ జయంతి వేడుకలు సర్వాయి పాపన్న మోకు దెబ్బ మండల అధ్యక్షులు దూలం నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాయంపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో గౌడ కుల పెద్దలు సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరి కాయలు కొట్టి ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను గుర్తు చేసుకుంటూ బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, అందరూ ఒకే తాటిపై ఉంటూ ఐక్యతను చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాతి విద్యాసాగర్, అల్లం శ్రీధర్, పైడిమల్ల భాస్కర్, గట్టు సదానందం, తడుక సుందరయ్య, పొన్నూరు బక్కయ్య, రావుల తిరుపతి, బాయగాని సత్యం, బత్తిని కుమార్, భయగాని సురేందర్, బొల్లం అశోక్, ముక్కెర యాదగిరి గీత కార్మికులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిది ఒక సంజీవనీ

కూకట్పల్లి నేటి ధాత్రి: కూకట్పల్లి నియో జకవర్గంలోని కూకట్పల్లి డివిజన్, దయారుగూడకు చెందిన రెండేళ్ల బాలుడు బొట్టు ఆరుష్ ఎడమ కన్ను కాన్సర్ వ్యాధి తో భాదపడుతుండగా, ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్లో చేరి చికిత్స పొందగా ఎడమ కంటిని తీసేసి గాజు కన్నునుఅమర్చడం జరిగిం ది. ముఖ్య మంత్రి సహాయ నిదికి కూకట్పల్లి తెరాస సీనియర్ నాయకు డు గొట్టిము క్కల వెంకటేశ్వర రావు ద్వారా దరకా స్తూ చేసుకోగా, 20,000/- ఇరవయి వేల రూపాయలు మంజూరు అయిన వి,దానికి సంబంధించిన చెక్కును టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాలుడి తల్లి తండ్రులు రాజశేజర్ రాజు,తేజ శ్విని లకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు ఎంతో మేలు జరుగుతున్నవి,ముఖ్యముగా ముఖ్య మంత్రి సహాయనిది లక్షల మందిని చిన్న పిల్లల నుండి పండు ముసలి వాళ్ళ వరకు ఆదుకుంటుందని అన్నారు.

ప్రభుత్వం తెచ్చిన హేతుబద్ధీకరణ ఉత్తర్వులు ఉపసంహరించాలి

నడికూడనేటి ధాత్రి: ఈరోజు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) ఆధ్వర్యంలో ఉపాధ్యా య-విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ నడికూడ మండల తహశీల్దార్ కార్యాలయంలో మెమో రాండం సమర్పి ంచడం అయినది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావు లరమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కు వగా ఉందనే కారణంతో పాఠశాలల మూసివేత మరియు ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ జీవోలను వెంటనే నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు సంవ త్సరాలుగా కోవిడ్ కారణ ంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యక్ష బోధన కరువై గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు చదువుకు దూరమై పోయే ప్రమాదం ఉందని, ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టి ప్రత్యక్ష తరగతులు నిర్వహించాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, బడులను బలోపేతం చేసి, బడుగు బలహీన వర్గాల పిల్లలకు న్యాయం చేకూర్చాలని, గత ఆరు సంవత్సరాలుగా విద్యాశాఖలో ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని, ఇప్పటికైనా వెంటనే పదోన్నతులు చేపట్టి ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయ, ఎంఇఓ,డిప్యూటీ ఈవో ,డి ఈ ఓ ఖాళీలను భర్తీ చేయాలని, బదిలీల షెడ్యూలు విడుదల చేయాలని,సిపిఎస్ ను రద్దు చేసి 2003 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులందరికీ ఓపిఎస్ ను అమలు చేయాలని, కేజీబీవీ సిబ్బందికి కనీస వేతన స్కేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు సాంబయ్య, రాజేందర్, శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ వర్ధంతి

వరంగల్ ,నేటిధాత్రి: 5 వ డివిజన్ లో ని హనుమాన్ నగర్ ఫేజ్ 1 కాలనీలో స్వాతంత్ర్య సమర యోధుడు సుభాష్ చంద్రబోస్ 76 వ వర్ధంతి సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన 1 వ డివిజన్ టీఆర్ ఎస్ అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమర వీరులలో అగ్ర గణ్యుడు అలుపెరుగని పోరాటంలో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంలో మాతృ భూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు పాల్గొన్న మొట్ల మనోహర్, చల్లా కుమార్ రెడ్డి, సాదుల రఘుపతి, రాజ్ కుమార్, వెంకటేష్, ఉదయ్ కిరణ్, రవి కిరణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

జన ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయండి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కుసుమ యాకాంబరం పిలుపునిచ్చారు

పర్వతగిరి,నేటిధాత్రి: వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తలపెట్టిన జన ఆశీర్వాద యాత్రకు పర్వతగిరి మండల బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భాజాపా జిల్లా ఉపాధ్యక్షులు కుసుమ ఏకాంబరం. మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు. ఆగస్టు 20 న దంతాలపల్లి నుండి వరంగల్ వరకు సాగే యాత్రకు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం, ఎన్డీఏ ప్రభుత్వం సూచన మేరకు కిషన్ రెడ్డి ఈ యాత్రను చేపట్టారని అన్నారు. ఈ యాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే భీరం

పెంట్లవెల్లి,నేటిధాత్రి: మండల కేంద్రానికి చెందిన సిరాజోద్దిన్ ఖాద్రి(మోచి (శ్రీనివాసులు)అనారోగ్యంతో మరణించారు . ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. తదనంతరం మాతృ వియోగంతో బాధపడుతున్న సోమశిల గ్రామ మాజీ సర్పంచ్ రంగస్వామిని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు మండల ప్రజాప్రతినిధులు,టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మండల వ్యాప్తంగా సర్వాయి పాపన్న జన్మదిన వేడుకలు

రాయికల్(జగిత్యాలజిల్లా)నేటిధాత్రి: మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 371వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాపన్నగౌడ్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1650 ఆగస్టు 18 న వరంగల్ జిల్లా ఖిలాషాపూర్ లో జన్మించారని, ఆయనకు తల్లి సర్వమ్మే ధైర్యసాహసాలు నేర్పించిందన్నారు. కుల వృత్తిని వదిలి ప్రజల కోసం పోరాటం చేశారని, బహుజన కులాలను ఏకం చేశారని, దోపిడీ పాలకులపైనా దండెత్తిన దక్షిణ భారతదేశ తెలంగాణ కొదమసింహం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. పోరాట వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ త్యాగాలను మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల సర్పంచ్ సామల లావణ్య,

ఇటిక్యాల గ్రామంలో వేడుకలు

మైతపూర్ గ్రామంలో వెడుకలు

గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్,రాయికల్ మండల గౌడ్ సంఘం అధ్యక్షుడు ఉత్కం సాయ గౌడ్,మరి పెల్లి నారాయణ గౌడ్ ,కోల రవిగౌడ్ , ఉపసర్పంచ్ కడార్ల చంద్రశేఖర్,సింగిల్ విండో చైర్మన్ మహిపతి రెడ్డి ,నాయకులు కొమ్ముల ఆదిరెడ్డి, అనుపురం ఆనంద్ గౌడ్ ,పోతవేని రాజేందర్ గౌడ్ ,గుర్రం శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్, పోతవేని సత్యనారాయణగౌడ్ , తదితరులు పాల్గొన్నారు. మైతపూర్ గ్రామంలో మండలంలోని మైతపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 371 వ జయంతి ఉత్సవాలు మైతాపూర్ గౌడ సంఘం సభ్యులు అందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బహుజన విప్లవ వీరుడు గా,బహుజన రాజ్యాధిపతి గా, ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడు అని అన్నారు. అలాగే సమాజంలో చోటుచేసుకున్న ఆర్థిక అసమానతలన, బహుజన ప్రజల సమస్యలను చూసి చలించిపోయాడు అని, కుల కట్టుబాట్లను వ్యతిరేకిస్తూ సమాజంలో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాలు జరిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, గౌడ సంఘ సభ్యులు అందరు పాల్గొన్నారు.

ప్రభుత్వం వెంటనే భౌతికంగా పాఠశాలలు తెరవాలి

దామెర,నేటిధాత్రి: హేతుబద్ధీకరణ జీవోను ఉపసంహరించుకోవాలి టీపిటీఎఫ్ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు దామెర మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేసి తహశీల్దార్ కు మెమోరాండమ్ అందించారు,ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర ఉపాధ్యక్షులు రావులరమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భౌతికంగా పాఠశాలలు తెరవాలి అని , ఆన్లైన్ విద్య ద్వారా పేద వర్గాల పిల్లలు తీవ్రంగా నష్టపోతున్నారని ,కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, విద్యార్థులందరికీ వ్యాక్సిన్ వేసి పాఠశాల తెరవాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాలుగా అంతర్ జిల్లా, మూడు సంవత్సరాలుగా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని , వెంటనే బదిలీ చేసి , ఖాళీగా ఉన్న పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు . సి పీ ఎస్ విధానాన్ని రద్దు చేసి , పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పండిత పీఈటీ పోస్టులు ఉన్నతీకరణ ను వెంటనే పాఠశాలకు కేటాయించి ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలన్నారు. 15 డిమాండ్లను వెంటనే పరిష్కరించి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించని యెడల ,ఈనెల 28న జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ పీ టీ ఎఫ్ నాయకులు అంకం శ్రీనివాస్, మైలచంద్రశేఖర్, లాదెళ్ళగీతాదేవి, చిటికేశిసుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహకమేది?

రాయపర్తి(వరంగల్ రూరల్)నేటి ధాత్రి: క్రీడాకారులు క్రీడల యొక్క ఔన్నత్యాన్ని క్రీడా రంగం యొక్క విశిష్టతను తమతో పాటు తమ పుట్టిన ఊరును రాష్ట్రాన్ని జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో నిలబెడతారు. అలాంటి క్రీడాకారులులో కేమిడి యాదగిరి(యాది)ఒకరు ప్రస్తుతం తాను

నైపుణ్యం కలిగిన కబడ్డీ క్రీడతో ఉపాధి పొందలేక కుటుంబాన్ని పోషించుకోలేక చివరకు ఆటో రిక్షా నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నా కేమిడి యాదగిరి(యాది)ఒకప్పటి మంచి కబడ్డీక్రీడాకారుడుక్రీడా స్ఫూర్తితో క్రీడాకారుడుగా చిన్ననాటి నుండి కబడ్డీ ఆట పై ఎక్కువ మక్కువ పెంచుకుని ఉత్తమమైన కబడ్డీ ఆటగాడు గా పాఠశాల స్థాయి నుండి గా జాతీయ స్థాయి వరకు అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం వరంగల్ రూరల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన కేమిడి యాదగిరి(యాది)తన గ్రామం పేరును రాష్ట్ర పేరును జాతీయస్థాయిలో నిలబెట్టడమే కాకుండా ఎన్నో ప్రశంసా పత్రాలతో పాటు ఎన్నో నగదు బహుమతులను గెలుచుకున్నాడు క్రీడల్లో రాణి స్తే ప్రభుత్వ క్రీడా విభాగం నుండి క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలు అందుకోవచ్చుఅన్న తన ఆకాంక్ష కలగానే మిగిలిపోయింది నమ్ముకున్న క్రీడా తన బతుకు తెరువుకీ ఉపాధిగా చేసుకోలేక ఆవేదన చెందిన అతను కుటుంబ పోషణ కోసం గ్రామాన్ని వదిలి పట్టణాలకు వలస వచ్చి ఆటో కార్మికులుగా జీవనం కొనసాగించడం పలువురిని ఆశ్చర్యపరుస్తుంది క్రీడాకారులకు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని యాదగిరి లాంటి ఎందరో క్రీడాకారులు మనోవేదన క్రీడా శాఖ సంబంధిత అధికారులు నామమాత్రంగానే పైకి మాత్రం క్రీడాకారుల అభివృద్ధి కొరకు పాటుపడుతున్న మంటున్న ఆచరణలో మాత్రం అది విఫలమవుతోందా అన్న సంశయం జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారుడు యాదగిరి పరిస్థితి చూస్తుంటే నిజం కాదా అనిపిస్తుంది ఇప్పటికేట్కనా క్రీడా మంత్రిత్వ శాఖ సంబంధిత క్రీడా అధికారులు యాదగిరి విషయమై ఎలా స్పందిస్తారో వేచిచూడాలి..

సర్వాయిపాపన్న ఆశయసాధకుడు కేసీఆర్

- తెలంగాణ ఛత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్
- ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి
- జయంతి వేడుకల్లో మంత్రి గంగుల కమలాకర్

డెస్క్,నేటిధాత్రి: సర్వాయి పాపన్న ఆశయ సాధకుడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ,గోల్కొండ కోటపై జెండా ఎగరెసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ పేర్కొన్నారు..నేడు కరీంనగర్ లో సర్వాయి పాపన్న 371 జన్మదినం సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆయన పౌరుషాన్ని ప్రతఒక్కరు ఆదర్శంగా తీసుకోని రాజ్యాధికారమె లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. 300 సంవత్సరాలకంటే ముందే బహుజన రాజ్యం కోరకు గోల్కొండ కోటను అధిరోహించి గోల్కొండ సింహసనాన్ని వశపరుచుకున్న బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేసారు. పాపన్న గౌడ్ ఒక గౌడకులానికే కాకుండా బిసి సామాజిక వర్గానికి అన్ని కులాలకు సహకరించిన ధీరుడని , పేత్తందారులను ఎదురించి పెద ప్రజలకు అండగా నిలిచారని ఆదుకున్నరని అన్నారు..ఈ కార్యక్రమంలో కరీంనగర్ సిపి సత్యనారాయణ గౌడ్ ,మాజీ ఎమ్మెల్యే

కోడూరి సత్యనారాయణ గౌడ్,ఎసిపి మహేష్ గౌడ్, సిఐ లు తాట లక్ష్మిబాబు గౌడ్, నరేష్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం నాయకులు గణగాని సత్యనారాయణ గౌడ్(కలర్ సతన్న), సింగం సతయ్య గౌడ్, కట్ట సత్తయ్య గౌడ్,గౌడ శంఖారావం పత్రిక ఎడిటర్ శ్రీనివాస్ గౌడ్, తరుణ్ గౌడ్ ,కార్పొరేటర్ లు కోటగిరి భూమగౌడ్ ,గుగ్గిల్ల శ్రీనివాస్ గౌడ్, గుగ్గిళ్ళ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రేషనలైజేషన్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలి

వరంగల్ అర్బన్ నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీ వో నంబర్ 25 తేదీ 12 -8-2021 న రేషనలైజేషన్ పేరుతో విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు ఉపాధ్యాయ పోస్ట్ లను కుదించే జీవో 25 ను వెంటనే ఉపసంహరించుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కందుకూరి దేవదాసు డి.మహేందర్ రెడ్డి లు డిమాండ్ చేశారు. కోవిడ్ కారణంగా 2020 మార్చి నుండి (గత రెండు విద్యాసంవత్సరాల్లో) పాఠశాలలు నడవటమే లేదు. విద్యార్థుల నమోదు పూర్తి స్థాయిలో జరగనేలేదు. సంక్షేమ హాస్టళ్ళు తెరవక పోవటంతో అనుబంధ పాఠశాలల్లో అడ్మిషన్లు లేనే లేవు. కొత్త జిల్లాల ప్రకారం ఉపాధ్యాయుల క్యాడర్ విభజన కూడా ఓ కొలిక్కి రానేలేదు. ఉపాధ్యాయులను వారి స్థానికత ఆధారంగా వారి జిల్లాలకు విభజన చేయనేలేదు. ఇంతటి అస్తవ్యస్త పరిస్థితుల్లో హడావుడిగా ఉపాధ్యాయ పోస్టుల రేషనలైజేషన్ చేయాల్సిన అవసరం విద్యాశాఖకు ఏమొచ్చిందో అంతుచిక్కడం లేదు. ఉపాధ్యాయుల అంతర్జిల్లా బదిలీలు, సాధారణ బదిలీలు, పదోన్నతులు పాత జిల్లాల ప్రకారం చేస్తామని సాక్షాత్తూ ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినా షెడ్యూల్ ఇంతవరకు విడుదల చేయకుండా ఐదు నెలలపాటు తాత్సారం చేసిన విద్యాశాఖ రేషనలైజేషన్ పట్ల ఇంత శ్రద్ధ చూపడం ఆశ్చర్యంగా ఉంది. లోగడ రేషనలైజేషన్ చేసే సందర్భంలో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం జరిపి చర్చించేవారు లేదా వ్రాతపూర్వకంగా అభిప్రాయాలను తీసుకునేవారు, వాటిని పరిగణనలోకి తీసుకుని ఉత్తర్వులు ఇచ్చేవారు. ఈసారి అటువంటిదేమీ లేకుండానే ఏక పక్షంగా జిఓను విడుదల చేశారు. ఇచ్చిన జిఓ నెం. 25 లోనూ అస్పష్టత ఉన్నది. 2019 -20 యుడైస్ ఆధారంగా అని కొన్నిచోట్ల, 2020 - 21 యుడైస్ ఆధారంగా అని మరో చోట పేర్కొన్నారు. 2020 - 21 యుడైస్ గణాంకాలు ఇంకా ఫైనల్ కానేలేదు మరి వాటి ఆధారంగా రేషనలైజేషన్ ఎలా చేస్తారో అర్థం కావడం లేదు అన్నారు. అదనపు పోస్టుల సర్దుబాటు కొత్త జిల్లాల ప్రకారం చేసేటట్లైతే పూర్వపు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఒక జిల్లాలో పోస్టులు అదనంగా తేలి మరొక జిల్లాలో అవసరం పడితే ఎలా సర్దుబాటు చేస్తారు? ఇటువంటి అనేక శేష ప్రశ్నల మధ్య రేషనలైజేషన్ ప్రక్రియను జరపటం అవసరమా అని డిటీఎఫ్ ప్రశ్నిస్తోంది. పాఠశాలల్లో ప్రత్యక్ష బోధన పూర్తి స్థాయిలో ప్రారంభమై, విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత తాజా గణాంకాల ఆధారంగా మాత్రమే రేషనలైజేషన్ గురించి ఆలోచించాలని అప్పటివరకు రేషనలైజేషన్ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తున్నది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా ఏడు వేల ఎస్ జి టి పోస్ట్ లను కుదించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందని , నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా ,ఖాళీ గా ఉన్న 20 వేల ఉపాధ్యాయ పోస్టులను నింపకుండా తాత్సారం చేసే ప్రభుత్వ వైఖరిని డిటీఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.

ప్రభుత్వ పాఠశాలల మూసివేతతో తీరని అన్యాయం

బీసీటీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి

కాజీపేట, నేటిధాత్రి: ప్రభుత్వ పాఠశాలల మూసివేతతో బడుగు, బలహీన వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని బీసీటీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి ఆవేదనను వ్యక్తం చేశారు. కాజీపేటలోని దర్గాలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. కరోనా మహమ్మారితో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన నేపథ్యంలో ప్రైవేట్ స్కూల్స్ ఫీజులను చెల్లించలేని తల్లిదండ్రులు తమతమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పిస్తుంటే, మరోవైపు రేషనలైజేషన్ నేపంతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసేలా ఉత్తర్వులు జారీ చేయడం విచారకరమని అన్నారు. కరోనా మహమ్మారి ప్రారంభానికి ముందు సేకరించిన గణాంకాలను పరిగణనలోకి తీసుకుని రేషనలైజేషన్ ఉత్తర్వులు జారీ చేయడమేమిటి అని ప్రశ్నించారు. సర్కారు బడుల మూసివేతతో డ్రాపౌట్స్ పెరుగుతాయని, బాల్యవివాహాల వంటి అనర్థాలు పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులతో కమిటీలు వేయడం..ఇతర రాష్ట్రంలో పర్యటించి అధ్యయనం చేయిస్తూనే రేషనలైజేషన్ చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ద్యోగాలను కల్పించాల్సిన ప్రభుత్వం బడులను మూసివేస్తూ నిరుద్యోగుల ఆశలను గండికొడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ప్రస్తుతం వేలాది మంది విద్యార్థులు సర్కారు బడుల్లో అడ్మిషన్లు పొందారని, ప్రధానంగా సర్కారు బడుల్లో అందుబాటులోకి వచ్చిన ఇంగ్లీష్ మీడియంతో అడ్మిషన్లు పెరుగుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. రానున్న రోజుల్లో ఈ అడ్మిషన్లు మరింతగా పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగులు, బడుగు, బలహీనవర్గాల పిల్లల చదువు కోసం రేషనలైజేషన్ ఉత్తర్వులను వెంటనే నిలిపివేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మాజీ ఎమ్మెల్యే దొంతి జన్మదిన వేడుకలు

నెక్కొండ,నేటిధాత్రి: మండల కేంద్రంలో నర్సంపేట మాజి ఎమ్మెల్యే ఏఐసీసీ సభ్యులు దొంతి మాదవరెడ్డి పుట్టినరొజు వేడుకలను నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో స్థానిక ఆర్.బి గెస్ట్ హౌజ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో టి పీసీసీ మెంబర్ శొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మాట్లడుతూ ప్రజా సేవే ధ్యేయంగ పని చేస్తున్న దొంతి మదవరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యలతో ఉండాలని కొరుకుంటున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ సూరిపల్లి ఎంపిటీసీ మాదాటి శ్రీనివాస్ మాదారపు బాస్కర్ రఘు గిరిజన నాయకుడు లావుడ్య తిరుమల్ ఈదునూరి సాయికృష్ణ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి కొల్లి వెంకట సుబ్బరెడ్డి రెడ్లవాడ ఎంపిటీసీ రవి మెట్టు నర్సింహా రెడ్డి యూత్ మెరుగు విజయ గంధం సుధాకర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్ రెడ్డి అడ్వకేట్ బండి శివకుమార్ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు సింగం ప్రశాంత్ పాలిశెట్టి భాను బొల్లబోయిన సురేశ్ లావుడ్య

రమేశ్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉప అధ్యక్షుడు బోడ శ్రీకంత్ కొమ్ము కార్తీక్ బానోత్ అనిల్ కుమార్ గడ్డం ఆనందం బూరగని కొమురయ్య కక్కెర్ల అయిలయ్య ఎన్ ఎస్ యు ఐ నెక్కొండ పట్టణ అధ్యక్షుడు చల్ల చంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999